## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



గుంటూరు

RNI : APTEL/2015/62250

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు వార పత్రిక

సంపుటి : 02 సంచిక : 241 ఆదివారం 10- 05 - 2026 పేజీలు : 4 వెల. 2/-



## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జిలు
- నియోజక వర్గ ఇన్‌చార్జిలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


# విజయ్‌కు లైన్ క్లియర్..

## మద్దతు లేఖ అందజేసిన వీసీకే



**చెన్నై: మే 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విజయ్ టీవీకే ఎట్టకేలకు ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ మార్క్ సాధించింది. టీవీకేకు బేషరతుగా తమ మద్దతును వీసీకే అధ్యక్షుడు తొల్ తురుమావళవన్ (అధికారికంగా ప్రకటించారు. మద్దతు లేఖను స్వయంగా టీవీకేకు అందజేశారు. దీంతో తమిళనాడులో కొత్త ప్రభుత్వ ఏర్పాటు కోసం అవసరమైన 118 మంది సభ్యుల సంఖ్యాబలం టీవీకేకు చేకూరింది. కాంగ్రెస్, వామపక్షాల మద్దతుతో టీవీకే బలం 116కు చేరుకోవడం, మరో ఇద్దరు ఎమ్మెల్యేల

2లో

# తమిళనాడు ఎమ్మెల్యేలెవరూ రిసార్ట్‌లో లేరు..

## డీకే శివకుమార్



**బెంగళూరు: మే 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై సందిగ్ధత కొనసాగుతోంది. టీవీకేకు మద్దతు ప్రకటించిన ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బెంగళూరులోని రిసార్ట్‌కు తరలించారంటూ ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రచారాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ శనివారంనాడు తోసిపుచ్చారు. ఆ వార్తల్లో ఎంత మాత్రం నిజం లేదని చెప్పారు. తమిళనాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బెంగళూరు వచ్చారనే వార్తల్లో నిజం లేదు. పార్టీ ఆదేశాలను పాటించడమే నాపని. తమిళనాడు అంశం గురించి నాకు తెలియదు' అని మీడియాకు శివకుమార్ తెలిపారు. ప్రైవేటు రిసార్ట్‌కు ఎమ్మెల్యేలు వచ్చారా అని

2లో

# ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం:

**విశాఖపట్నం,మే 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వీఎంఆర్డీఏ కార్యాలయంలో మాస్టర్ ప్లాన్‌పై పురపాలక శాఖ మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరమని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామమని మంత్రి వెల్లడించారు.'నగరం అభివృద్ధి చెందాలి అంటే మాస్టర్ ప్లాన్ అవసరం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ ఉ ంది. 4,387.36 చదరపు కిలోమీటర్ల పరిధిలో మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. మిగిలిన ప్రాంతంలో రానున్న అక్టోబర్ నెలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తాం. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన వినతులపై సమీక్షలో చర్చ జరిపాం. ఎమ్మెల్యేలు తీసుకువచ్చిన వినతులు 90 శాతం పైగా పరిష్కారం చూపాం. 2021లో రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను రీవిజిట్ చేయాలని ప్రజా ప్రతినిధులు సీఎంను కోరారు. దీనిపై భారీ ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. తొలుత



2లో

# పశ్చిమ బెంగాల్ నూతన ముఖ్యమంత్రికి

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ శుభాకాంక్షలు..



**అమరావతి, మే 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమ బెంగాల్‌లో తొలిసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కావడంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో ఈ చరిత్రాత్మక విజయాన్ని సాధించడానికి సంవత్సరాల తరబడి పోరాటం చేశారన్నారు. దీనికి దృఢంగా నిలిచిన బీజేపీ బెంగాల్ నాయకత్వానికి, పార్టీ కార్యకర్తలకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్టు పెట్టారు.

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ పోస్ట్..**

'ప్రజాకేంద్రిత పాలనను అందించడంలో నూతన బీజేపీ ప్రభుత్వం విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. దీనిని కేవలం బీజేపీ లేదా పశ్చిమ బెంగాల్ విజయంగానే కాకుండా, భారత ప్రజల గెలుపుగా భావిస్తున్నాను. సంవత్సరాలుగా హింస, అరాచకం, అక్రమ వలసలు, తీవ్రవాద చొరబాట్లపై పెరుగుతున్న ఆందోళనలకు పశ్చిమ బెంగాల్ సాక్ష్యంగా నిలిచింది. ఇవి సామాజిక సామరస్యం, జాతీయ భద్రతకు తీవ్రమైన సవాళ్లను విసిరాయి. ఇలాంటి కీలక సమయంలో జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, బలమైన పాలనతో ఈ సవాళ్లను పరిష్కరించడానికి ఇచ్చిన ఈ ప్రజా తీర్పు గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయ ఉద్యమానికి సైద్ధాంతిక పునాది వేసిన దార్శనికుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నా నివాళులు. శ్యామా ప్రసాద్ జన్మస్థలమైన పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ సాధించిన విజయం.. ఆయన దార్శనికత, సిద్ధాంతానికి తగిన నివాళిగా నిలుస్తోంది. ఈ ప్రజా తీర్పు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ అద్భుతమైన విజయానికి దోహదపడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, బీజేపీ పశ్చిమ బెంగాల్ అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య, ప్రతి బీజేపీ కార్యకర్తకు నా హృదయపూర్వక అభినందనలు' అంటూ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.




**అమరావతి, మే 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విధ్వంస పాలన నుంచి వికాస పాలన వైపు రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తున్నారని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... 23 నెలల కూటమి పాలనలో భయపెట్టే రాజకీయాలకు ముగింపు పలికి, భరోసా కలిగించే పరిపాలన అందుతోందన్నారు. వైసీపీ హయాంలో ప్రజల సమస్యలు చెప్పుకోవడానికే భయపడేవారని.. నేడు ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

వైజాగ్ అంటే ఒకప్పుడు గంజాయి గుర్తొచ్చేదని.. నేడు గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు గుర్తుకొస్తున్నాయని మంత్రి అన్నారు. అరకు, పాడేరు ప్రాంతాల్లో గంజాయి తోటల స్థానంలో కాఫీ తోటలు విస్తరిస్తున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్రకు రైల్వే జోన్ సాధించడం కూటమి ప్రభుత్వ చరిత్రాత్మక విజయంగా చెప్పుకొచ్చారు. యువత చేతిలో ఆయుధాలు కాదు.. ఉద్యోగాలు, నైపుణ్యాలు,

2లో


# హోర్ముజ్‌లో కలకలం!

## నావలో మంటలు.. భారతీయుడి మృతి



**ఇంటర్నెట్ డెస్క్:** హోర్ముజ్ జలసంధికి సమీపంలో ఒక నావలో మంటలు చెలరేగడంతో ఒక భారతీయ నావికుడు కన్నుమూసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ ఘటనలో మరో నలుగురు గాయాలపాలైనట్టు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రమాద సమయంలో నావలో 18 మంది భారతీయ సిబ్బంది ఉన్నారు. మంటలు చెలరేగటానికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనలో గాయపడ్డ వారికి

2లో



# కొలువు తీరనున్న టీవీకే ప్రభుత్వం...

## నేడు విజయ్ ప్రమాణస్వీకారం

**చెన్నై: మే 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఈనెల 10న కొలువు తీరనుంది. ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ అనుమతించారు. దీంతో ఆదివారం ఉదయం 10.00 గంటలకు విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. గవర్నర్ అపాయింమెంట్ ఇవ్వడంతో శనివారం సాయంత్ర లోక్‌భవన్‌లో ఆయనను విజయ్ కలుసుకున్నారు. టీవీకేకు మద్దతిస్తున్న కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, వీసీకే, ఐయూఎంఎల్ నేతలు కూడా విజయ్ వెంట గవర్నర్‌ను కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖలను విజయ్ గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలని కోరారు. ఇందుకు గవర్నర్ సమ్మతించారు.కొత్త మంత్రివర్గంలో 9 మందికి అవకాశం చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. తదుపరి మంత్రి వర్గ విస్తరణలో భాగస్వామ్య పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది.

వరుస ట్విస్టులతో... ఈనెల 4న వెలువడిన ఫలితాల్లో విజయ్ టీవీకే 108 సీట్లతో ఏకైక పెద్దపార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం లేకపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన గవర్నర్ మూడుసార్లు విజయ్‌కు అనుమతి నిరాకరించారు. ఈనెల 10వ తేదీతో గవర్నర్ ఇచ్చిన గడువు ముగియనుండటంతో ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. రెండు చోట్ల నెగ్గిన విజయ్ ఒకచోట వదులుకోవాల్సి ఉ ండటంతో టీవీకే బలం 107కు చేరింది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు, వామపక్షాల నుంచి నలుగురు ఎమ్మెల్యేలు మద్దతు ఇవ్వడంతో అది 116కు చేరింది. అయితే మరో ఇద్దరు ఎమ్మెల్యేల మద్దతుపై సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఇద్దరు ఎమ్మెల్యేలున్న వీసీకే బేషరుతుగా టీవీకేకు మద్దతు తెలిపింది. దీంతో పూర్తి సంఖ్యాబలం చేకూరిన విజయ్ నాలుగోసారి గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. అయితే అప్పుడు కూడా సస్పెన్స్ కొనసాగింది. కేరళ పర్యటన ఉండటంతో గవర్నర్ అందుబాటులో లేరని చెప్పిన లోక్‌భవనన్ వర్గాలు ఆ తర్వాత కొద్దిసేపటికే గవర్నర్ పర్యటన రద్దయిందంటూ ఆపాయింట్‌మెంట్ ఖరారు చేసింది.


గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

# విజయ్‌కు లైన్ క్లియర్.. మద్దతు లేఖ అందజేసిన వీసీకే

బలం అవసరం కావడంతో శుక్రవారం రాత్రి నుంచి ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. దీనికి ముందు పూర్తి సంఖ్యా బలంతో తమ వద్దకు రావాలని గవర్నర్ ఆర్లేకర్ స్పష్టం చేయడంతో మూడుసార్లు గవర్నర్‌ను కలిసిన విజయ్‌కు నిరాశ ఎదురైంది. సంఖ్యాబలం నిరూపించుకోవడానికి ఈనెల 10 తేదీ గడువు కావడంతో ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. ఈ క్రమంలో వీసీకే మద్దతు అనివార్యమైంది. ఎట్టకేలకు బేషరుతుగా టీవీకేకు మద్దతిస్తున్నట్టు వీసీకే ప్రకటించడంతో విజయ్ పార్టీ సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది.

గవర్నర్‌ను కలవనున్న విజయ్

వీసీకే మద్దుతుతో మ్యాజిక్ ఫిగర్ సాధించిన విజయ్ నేరుగా గవర్నర్‌ను మరోసారి కలవనున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరుతారు. గవర్నర్ నుంచి ఆహ్వానం అందగానే ఏమాత్రం జాప్యం లేకుండా ప్రమాణస్వీకారం ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# తమిళనాడు ఎమ్మెల్యేలెవరూ రిసార్ట్‌లో లేరు.. డీకే శివకుమార్

అడిగినప్పుడు ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా రిసార్ట్‌కు రాలేదని అన్నారు. అలాంటి సమాచారం ఏదీ తనవద్ద లేదని, ఉంటే తప్పనిసరిగా చెబుతానని చెప్పారు. రినొవేషన్ పనులు జరుగుతున్నందున రిసార్ట్‌ను మూసివేసినట్టు తెలిపారు. తమిళనాడు ఎమ్మెల్యేలు హైదరాబాద్ వెళ్లినట్టు కొందరు, బెంగళూరు వచ్చినట్టు కొందరు చెబుతున్నారని, ఈ వార్తలు తాను కూడా పేపరులోనే చూశానని చెప్పారు. పార్టీ అధిష్టానం ఏదైనా అదేశాలు ఇస్తే వాటిని తాను పాటిస్తానని తెలిపారు. అయితే ఇంతవరకూ హైకమాండ్ తనను సంప్రదించలేదని వివరించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో, ప్రచారం కోసం మాత్రమే పార్టీ ఆదేశాలతో తాను తమిళనాడు వెళ్లానని, ఆ తర్వాత నుంచి తనకు ఎలాంటి సమాచారం లేదని డీకే తెలిపారు. తమిళనాడులో వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాల గురించి తనకు తెలియదని చెప్పారు. పుదుచ్చేరి వెళ్లడంపై అడిగినప్పుడు, చాలాకాలంగా అక్కడి శనీశ్వర ఆలయానికి తాను వెళ్లలేదని, దాంతో ఆ ఆలయాన్ని దర్శించానని చెప్పారు. కేరళం ముఖ్యమంత్రి ఎంపిక అంశంపై అడిగినప్పుడు, నాయకులతో సంప్రదింపులు సాగుతున్నాయని, ఆ తర్వాతే పార్టీ అధిష్టానం ఒక నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

# ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం: మంత్రి నారాయణ

3720 అభ్యంతరాలు రాగా రెండవ సారి 1236 అభ్యంతరాలు వచ్చాయి. సమీక్షకు హాజరుకాని ఎమ్మెల్యేలతో చర్చించి మాస్టర్ ప్లాన్ ప్రకటిస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు. 'హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమి రింగ్ రోడ్డు నిర్మించాలని సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర సెమి రింగ్ రోడ్డు నిర్మాణం. ఈనెల చివరికి సెమి రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధం అవుతుంది. అలానే భోగాపురం విమానాశ్రయంకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ఎస్టీపీలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం' అని మంత్రి నారాయణ వెల్లడించారు.

# 1000 కోట్లతో పీఎంజేవీకేకు ప్రతిపాదనలు

**ఇంటర్నెట్ డెస్క్:** ప్రధాన మంత్రి జన్ వికాస్ కార్యక్రమాన్ని (పీఎంజేవీకే) ప్రభుత్వం పట్టాలెక్కించిందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్ తెలిపారు. కలెక్టర్ల సదస్సులో మైనార్టీలకు అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. శ్రీధర్ మాట్లాడుతూ పీఎంజేవీకే పథకం కింద ఇప్పటికే 287 కోట్లు ఖర్చు చేశామని, కర్నూలు, కడప, అనంతపురం, గుంటూరు తదితర జిల్లాల్లో ఉర్దూ జూనియర్ కళాశాలలు, వంద పడకల హాస్టళ్లు ఉన్న ఐటీఐలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలను ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామని చె ప్పారు. రాబోయే ఆర్థిక సంవత్సరానికి రూ.వెయ్యి కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపుతున్నామని, ఇందులో ప్రధానంగా క్రీడా ప్రాంగణాలు, సోలార్ పార్కులు, స్కిల్‌డెవల్‌పమెంట్ సెంటర్లు, షాదీఖానాల ను 'సద్భావనా మండపాలు'గా అభివృద్ధి చేస్తామని చెప్పారు. జెరూసలేం వెళ్లే యాత్రికులకు 30 నుంచి 60 వేల రూపాయలు సాయం చేసే పథకాన్ని పరిశీలిస్తున్నామన్నారు. మైనార్టీ హాస్టళ్లలో పరిశుభ్రత, క్రమశిక్షణ పెంచడానికి 'ముస్తాబు' అనే సరికొత్త కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు.సింగపూర్‌తో ఒప్పందంపై కమిటీ

పట్టణ ప్రాంతాల్లో సంస్థాగత సామర్థ్యాలను బలోపేతం చేసే దిశ గా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ లక్ష్యాలను చేరుకునేందుకు అవసరమైన సహకారం అందించేందుకు సింగపూర్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీని అమలుకు జాయింట్ ఇంప్లిమెంటేషన్ వర్కింగ్ కమిటీని ఏర్పా టు చేస్తూ ప్రణాళిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ లో ఆర్థిక, ప్రణాళిక శాఖల ప్రధాన కార్యదర్శి పీయూష్ కుమార్, ప్రణాళిక శాఖ సంయుక్త కార్యదర్శి అనంత శంకర్, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్ ఉన్నారు. ఎన్‌ఫీల్డ్ ప్రాజెక్టుపై సీఎం స్పందన రాయలసీమ ఇక 'రాయల్' సీమ అంటూ సీఎం ఎక్స్‌లో పోస్టు చేశారు. రాయలసీమకు దూసుకువస్తున్న రాయల్ ఎన్‌ఫీల్డ్ అన్న క్యాప్షన్‌తో సీఎం చేసిన పోస్టు నెటిజన్లను విపరీతంగా ఆకర్షించింది. తిరుపతిలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు రాయల్ ఎన్‌ఫీల్డ్ రాకను ఉద్దేశించి సీఎం ఈ పోస్టు చేశారు.



# హోర్ముజ్‌లో కలకలం! నావలో మంటలు.. భారతీయుడి మృతి

దుబాయ్‌లో వైద్య చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై దుబాయ్‌లోని భారతీయ కాన్సులేట్ కూడా స్పందించింది. క్షతగాత్రులను ఆసుపత్రిలో పరామర్శించామని తెలిపింది. నావ యజమానితో నిత్యం అందుబాటులో ఉన్నామని కూడా పేర్కొంది. అన్ని రకాల సాయాలను అందిస్తున్నామని తెలిపింది. ఈ ఘటన విచారకరమని కూడా పేర్కొంది. ఇరాన్, యూఎస్ మధ్య హోర్ముజ్ వేదికగా ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్న వేళ ఈ పరిణామానికి ప్రాధాన్యం ఏర్పడింది. శుక్రవారం హోర్ముజ్‌లో ఇరాన్, యూఎస్ దళాలు పరస్పరం కాల్పులకు దిగిన విషయం తెలిసిందే. మొదట కాల్పులకు దిగింది అమెరికాయేనని ఇరాన్ ఆరోపించింది. నౌకలను, సాధారణ పౌరులను అమెరికా టార్గెట్ చేసిందని ఆరోపించింది. కానీ ఇరాన్ దాడులకు తాము ప్రతిదాడులు మాత్రమే చేశామని అమెరికా తేల్చి చెప్పింది. ఈ కాల్పులను చిన్న విషయంగా కొట్టిపారేసిన యూఎస్ అధ్యక్షుడు ట్రంప్ ఆ తరువాత ఇరాన్‌కు గట్టి హెచ్చరిక చేశారు. చర్చలను మళ్లీ ప్రారంభించకపోతే ఇలాంటి దాడులను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# విధ్వంసం నుంచి వికాసం వైపుకు ఏపీ: మంత్రి సంధ్యారాణి

అవకాశాలు ఉండాలనేదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా భూములు ఇవ్వడం రాష్ట్ర చరిత్రలో గొప్ప సంఘటనన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కేంద్ర సహకారంతో వేల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని సంధ్యారాణి అన్నారు. గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి కఠిన చర్యలు చేపట్టామని తెలిపారు. జగన్‌కు ఇంట్లో వారిపైనే గౌరవం లేదని.. ఇక ప్రజలపై గౌరవం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. అధికార దాహం కోసం యువత చేతికి కత్తులు, గొడ్డళ్లు ఇచ్చే వైసీపీ నేతల మోసపూరిత మాటలకు బలికావొద్దని.. కోడికత్తి శ్రీను ఉదంతాన్ని గుర్తు తెచ్చుకోవాలని సూచించారు. సూపర్ 6 పథకాలు గిరిజనులకు ఎంతగానో తోడ్పడుతున్నాయని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.

# భాను సహకారంతో ఉచిత ఆహారం






**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి పెద్దకూరపాడు :** మాగులూరి ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ అధినేత మాగులూరి భానుప్రకాష్ ఆధ్వర్యంలో సత్తనపల్లి మండలం ఫణిదం ప్రభుత్వ ఆసుపత్రిలో పెదకూరపాడు గ్రామంలోని పెదకూరపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో మరియు పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు ఉచిత పోషక ఆహారం మాగులూరి ఫౌండేషన్ నిర్వాహకులు శనివారం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార పంపిణీలో ఏపీకి ఏ-ప్లస్ గ్రేడ్

**మే 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో ఆంధ్రప్రదేశ్ ఏ-ప్లస్ గ్రేడ్‌లో నిలిచిందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి సూర్యకుమారి తెలిపారు. గర్భిణులు, బాలింతలకు 96.22 శాతం, పిల్లలకు 97.29 శాతం పంపిణీ చేసి లక్ష్యాన్ని చేరుకున్న ట్టు వెల్లడించారు. శుక్రవారం కలెక్టర్ల సదస్సులో మహిళలు, చిన్నారుల కోసం అమలవుతున్న సంక్షేమ పథకాలపై ప్రజంటేషన్ ఇచ్చారు. సూర్యకుమారి మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలను కేవలం పౌష్టికాహారం ఇచ్చే కేంద్రాలుగానే కాకుండా చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించే ప్రీ స్కూళ్లుగా తీర్చిదిద్దడానికి చేపట్టిన మౌలిక సదుపాయాల పనుల గురించి వివరించారు. అద్దె భవనాల్లో నడుస్తున్న అంగన్వాడీలకు సొంత భవనాలు నిర్మించడానికి వెంటనే స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పీఎం జన్‌మన్ పథకం కింద గిరిజన ప్రాంతాల్లో మంజూరైన 192 కేంద్రాల్లో 156 భవనాల నిర్మాణాలు పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 641 అంగన్వాడీ వర్కర్లు, 131 మినీ వర్కర్లు, 5,325 హెల్పర్ల పోస్టుల భర్తీ ప్రక్రియను ఈ నెలలో పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించామన్నారు. బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రభుత్వం వంద శాతం సక్సెస్ అయిందని, టోల్ ఫ్రీ నంబర్ 1098 లేదా ఇతర మార్గాల ద్వారా వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించినట్టు తెలిపారు.



# శ్రీ ఉమామహేశ్వరాలయ పునర్నిర్మాణానికి రూ. 80 లక్షల సి.జి.ఎఫ్ నిధులు మంజూరు

## ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి కృషిపై భక్తుల హర్షం
## ఇప్పటికే రూ. 1.20 కోట్లతో కొనసాగుతున్న అభివృద్ధి పనులు

**పెద్దవడుగూరు మే 09 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మండల కేంద్రంలోని అత్యంత పురాతనమైన, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులకు ప్రభుత్వం మరోసారి భారీగా నిధులను మంజూరు చేసింది. ఆలయ మండప పునర్నిర్మాణం కోసం సి.జి.ఎఫ్ (కామన్ గుడ్ ఫండ్) కింద రూ. 80,00,000/- (ఎనభై లక్షల రూపాయలు) మంజూరయ్యాయి. తాడిపత్రి నియోజకవర్గ శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ నిధులు విడుదలయ్యాయి. గతంలోనే ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం కోటి 20 లక్షల రూపాయలను (రూ. 1,20,00,000/-) ప్రభుత్వం కేటాయించిన సంగతి తెలిసిందే. తాజాగా మంజూరైన నిధులతో ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు మార్గం సుగమమైంది. పురాతన వైభవాన్ని చాటిచెప్పేలా ఆలయ మండప పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి కి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు....

# రెక్కాడితే డొక్కాడని పేదలని ఆదుకుంటున్న సౌమిత్ చౌదరి




**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఎప్పుడు పేదల పక్షాన ఉంటుంది అని పెదకూరపాడు నియోజకవర్గ యువ నాయకులు మేదరమెట్ల సౌమిత్ చౌదరి చేసి చూపించారు. ఇటీవల ఆయన జీవనోపాధికి అవసరమైన ఇస్త్రీ బండ్లను కార్మికులకు అందించారు ఈ బండ్లతో తమ జీవన ఉపాధి తమ కుటుంబం జరుగుతుందని బాధితులు పెదకూరపాడు గ్రామానికి చెందిన కుందేటి శ్రీనివాసరావు తెలియజేశారు సౌమిత్ చౌదరి ఇలాంటి మంచి కార్యక్రమాలు పేదలకు చేయటం వలన పేదల మనసులో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటున్నారు. పేద ప్రజలు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# విశాఖ కైలాసగిరిపై భారీ త్రిశూలం ప్రారంభం

**మే 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విశాఖ పర్యాటక కేంద్రం కైలాసగిరిపై మరో అద్భుతం ఆవిష్కృతమైంది. ఢమరుకంతో కూడిన 65 అడుగుల ఎత్తైన భారీ త్రిశూలం ప్రాజెక్ట్ ప్రారంభమైంది. ఈరోజు(శనివారం) ఉదయం మంత్రులు నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, విశాఖ ఎంపీ శ్రీభరత్, వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ భారీ త్రిశూలంను ప్రారంభించారు. వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో త్రిశూలం ప్రాజెక్ట్‌ను చేపట్టారు. మూడు కోట్ల రూపాయల వ్యయంతో త్రిశూలం ప్రాజెక్ట్‌ను నిర్మించారు. విశాఖ నగరంలో ఎక్కడి నుంచి కైలాసగిరి వైపు చూసినా స్పష్టంగా కనిపించేలా 65 అడుగుల ఎత్తున్న త్రిశూలంను ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో కూడా ఆకర్షణీయంగా కనిపించేందుకు 100 వాట్స్ సామర్థ్యం గల 90 ఎల్‌ఈడీ లైట్లను అమర్చారు. ఈ ప్రాజెక్ట్‌ను కేవలం 8 నెలల్లో పూర్తి చేసి ప్రజలు, పర్యాటకులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వీఎంఆర్‌డీఏ అధికారులు తెలిపారు. త్రిశూలం ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## బాపట్ల పట్టణం లో రేపు జరుగనున్న గ్రేస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో హోరా హోరీ గా పోరాడనున్న ఆంధ్రప్రదేశ్ వర్సెస్ తెలంగాణ క్రీడాకారులు



**ది 09 మే 2026. (బాపట్ల బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** నేటి యువత ను మానసికంగా మరియు శారీరకం గా ఉత్తేజపరచుటలో క్రీడలు ప్రధాన పాత్ర వహిస్తాయి మరియు వారిని మంచి మార్గాన్ని అలవర్చుకొనేలా తీర్చి దిద్దటం లో తల్లి తండ్రుల మరియు సమాజ సేవాకారుల ప్రోత్సాహం ఎంతైనా అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ వర్సెస్ తెలంగాణ అను పేర్లతో రెండు టీం లు పాల్గొననున్నాయి. ఒక టీం కు మద్దతుగా బాపట్ల నాలుగవ వార్డు మాజీ కౌన్సిలర్ పరిశా రమేష్ సతీమణి పరిశా వెంకట సుధా లక్ష్మీ క్రీడాకారులకు డ్రస్సులు మరియు కిట్ స్పాన్సర్ చేసి వారికి సలహాలు మరియు సూచనలు అందించి ఆల్ ద బెస్ట్ తెలిపారు. మరొక టీం కు మద్దతుగా బాపట్ల మాజీ టౌన్ ప్రెసిడెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు (రోలెక్స్ ప్రకాష్ సిసి టీం రైలుపేట) క్రీడాకారులకు హైదరాబాద్ నుండి బ్రాండెడ్ కీపర్ గ్లౌసెస్ తెప్పించి వారికి సలహాలు మరియు సూచనలు అందించి ఆల్ ద బెస్ట్ తెలిపారు. బాపట్ల మహాత్మాజిపురం నుంచి నిమ్మకాయల సింహాచలం కుమారుడు నిమ్మకాయల శ్రీనివాసరావు (యూత్ ఐకాన్ ) క్రికెట్ వీరాభిమాని (రోలెక్స్ ప్రకాష్ సిసి టీం రైలుపేట) కి మూడు జతల బ్యాటింగ్ గ్లౌసెస్ అందించి తన క్రికెట్ అభిమానాన్ని చాటారు. వెంకయ్య స్వామి గుడి ప్రక్కన నున్న స్థలము లో క్రీడ ను నిర్వహిస్తామని తెలిపారు. క్రీడ మనోవికాసాన్ని మెరుగుపరస్తుంది. ఆట లో గెలుపు ఓటములు సహజం. గెలుపు వెనుక కష్టం, ఒక ప్రణాళిక, ఐక్యత, మరియు అదృష్టం వీటన్నిటి కలయిక అని గుర్తించాలని ఓటమి అనేది పంతం ప్రతీకారం ఎంతమాత్రం కాదు మరియు కాకూడదు అని గుర్తించి గెలుపు వైపు పయనించాలని మరియు ప్రయత్నించాలని దాతలు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ పంతాలు మరియు ప్రతీకారాలు దూరంగా ఉండాలని క్రీడలు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయని జ్ఞాపకం చేశారు. జరగబోవు గ్రేస్ బాల్ టోర్నమెంట్ కి వచ్చి మమ్మల్ని ఆనందింప చేయవలసిందిగా క్రీడాకారులు కోరారు.

## ఐ హెచ్ఆర్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గా బి. మాధవ



**క్రైమ్ కౌంటర్ న్యూస్: కర్నూలు** అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం కనకాద్రివల్లె గ్రామానికి చెందిన బుడిగదిన్నె మాధవ గారు నియమితులయ్యారని ఐ హెచ్ఆర్ఎఫ్ నేషనల్ చైర్మన్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది కొంగరి అనిల్ కుమార్ గారు శుక్రవారం న్యూఢిల్లీలోని ఐ హెచ్ఆర్ఎఫ్ కార్యాలయం నుండి అధికారికంగా తెలియజేశారని సంస్థ నేషనల్ వైస్ చైర్మన్ ఆర్. కంబగిరి స్వామి కర్నూలు కార్యాలయంలో శుక్రవారం తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ మాధవ గారు నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ సానుకూలంగా న్యాయం చేస్తూ సామాజికంగా సర్వీస్ చేస్తున్నారని సేవలను గుర్తించిన సంస్థ ఆయనకు రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా పదవి బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు అనంతరం మాధవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని చట్టాల పరిరక్షణలో భాగంగా దేశ పౌరులకు అవగాహన కలిగించే విధంగా విధులను కొనసాగిస్తామని ఆయన తెలిపారు

## రాజకీయ ప్రయోజనాల కోసం మతం పేరట మారణ హోమాలను సృష్టించవద్దు : ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి

### మతసామరస్యాన్ని కాపాడండి. శాంతిభద్రతలను పరిరక్షించండి.



**ది 09 మే 2026 (బాపట్ల బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్).** మతం పేరట మరణ హోమాలను సృష్టించవద్దని, రాజకీయ ప్రయోజనాలను వీడి మతసామరస్యాన్ని కాపాడాలని, రాష్ట్రం లో ని ప్రజలందరూ సుభిక్షంగా ఉండుట కొరకు శాంతి భద్రతలను పరిరక్షించాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి కోరారు. శనివారం కడప ఆర్ సి పి కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడప నగరం మతసామరస్యానికి ప్రతీక అని ఆయన తెలిపారు, అలాంటి ఐక్యత కలిగిన ప్రాంతాలలో రాజకీయ ప్రయోజనాల కోసం కొంతమంది దుష్టశక్తులు అల్లర్లను సృష్టిస్తూ మత ఘర్షణలకు పాల్పడుతున్నారని, అధికారులు, పోలీసులు అటువంటి వారిపై ఉక్కు పాదం మోపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వం వ్యవహార శైలి కట్టే విరగకూడదు! పాము చావకూడదు అన్న పద్ధతిలో వ్యవహరించటం సరికాదని, తప్పు చేసిన వారిని అల్లర్లు సృష్టిస్తు దౌర్జన్యానికి పాల్పడుతున్న వారిని ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని, ఎవరి పక్షాన న్యాయం ఉంటే వారి పక్షాన ధైర్యంగా నిలబడాలని అయన కోరారు. ఎక్కడో జరుగుతున్న మతఘర్షణలు మన గుమ్మం లోకి వచ్చి చేరాయని ఐక్యంగా ఉన్న మన ప్రాంతాన్ని మతం పేరుతో చిచ్చు పెట్టి, దాని నుండి వచ్చే వేడితో కేంద్ర ప్రభుత్వం చలికాచుకుంటుందని దానిని నివారించకపోతే! అదే మంటల్లో కేంద్ర ప్రభుత్వం ఖాళీ బూడిద అయిపోతుందని ఆయన హెచ్చరించారు.

## గంగారావుతో కలిసి సినీ నటులతో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు నియోజకవర్గ బీసీ సెల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుంజా గంగారావు మరియు ఆయన ఫ్రెండ్స్ సినీ నటులు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ని ఆత్మీయంగా కలిశారు. బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామంలో జరిగిన వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం మరియుగంగమ్మ తల్లి తిరునాళ్ళ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వెన్నా సాంబశివ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు అక్కల రామిరెడ్డి, సినీ నటులు చిత్రం శీను, సుమన్ శెట్టి, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిరాశులైన మాజీసైనికులకు మరియు ఫామిలీ పెన్షనర్ ల సమస్యలలో అందిస్తున్న సేవలను వెల్లడించిన రాష్ట్ర మాజీసైనికుల లీగ్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్



**ది 09 మే 2026. (బాపట్ల బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** బహు దీర్ఘకాలంగా కాలం గా బాపట్ల రాష్ట్ర మాజీసైనికుల లీగ్ ముఖ్యాలయానికి వస్తున్న మాజీసైనికుల సమస్యలను గమనించిన తరువాత రాష్ట్ర లీగ్ కమిటీ వారు బాపట్ల నరాలశెట్టి వారి పాలెం లో గల రాష్ట్ర త్రి దళ మాజీసైనికుల లీగ్ వారి ముఖ్య కార్యాలయం లో జరిపిన ఒక సమావేశంలో ఎటువంటి క్లిష్టమైన బహు దీర్ఘ కాలిక సమస్యలను రాష్ట్ర మిలిటరీ (థల సేన, వాయు సేన మరియు జల సేన దళముల) సైనికులు ఎదుర్కొంటున్నారనే విషయాన్నీ చర్చించారు. ముఖ్య కార్యదర్శి మదన్ మోహన్ కార్యాలయానికి వస్తున్న ఫోన్ కాల్స్ లో తరచుగా మరియు క్లిష్టమైన సమస్యలను కమిటీ సభ్యులకు గుర్తు చేస్తూ మన సెంట్రల్ హబ్ ద్వారా ఏ విధంగా రిమోట్ టెక్నాలజీ ద్వారా వారి గృహాలకే సేవలందించి వాటిని పరిష్కరించమో వివరించారు. విదేశాలలోనున్న మాజీసైనికుల సమస్యలను వర్చ్యువల్ నెట్వర్కింగ్ (విపిఎన్) ద్వారా అధ్యక్షులు రెడ్డి వర ప్రసాద్ పరిష్కరించారో వివరించారు. గత 6 సంవత్సరాలుగా మాజీసైనికుల సమస్యలను పరిష్కరిస్తున్న బాపట్ల మాజీసైనికుల కంప్యూటర్ సెంటర్ నేడు సెంట్రల్ హబ్ గా పిలవబడుతుందని మరియు అధిక శాతంలో సమస్యలను పరిష్కరించుటలో ఎక్కువ సమయాన్ని కేటాయించవలసివస్తుందని ఈ విషయం లో రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ అధికారులు ఇంకా ఎక్కువ తమ సహకారాన్ని అందించాలని అధ్యక్షులు రెడ్డి వర ప్రసాద్ కోరారు. ఆగిపోయిన పెన్షన్ లు వాటిని పునరుద్దీకరించుటలో మరియు వైద్య పరమైన అప్లికేషన్ లను అప్రూవ్ చేయటం లో ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ మరియు నేవీ రికార్డ్స్ వారి సహకారం ద్వారా త్వరగా గతిలో చేయగలుగుతున్నామని వర ప్రసాద్ సంతోషాన్ని వ్యక్త పరచారు. జిల్లా సైనిక్ కార్యాలయాలు, రాష్ట్ర సైనిక్ బోర్డు, స్పర్శ్ కేంద్రాలు, పిసిడిఏ కార్యాలయాలు, రికార్డ్స్ కార్యాలయాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, జిల్లా పోలీస్ వారి కార్యాలయాలు నుండి అందించబడుతున్న సహాయ సహకారాలను బట్టి మాజీసైనికుల సమస్యలను త్వరిత గతిలో పరిష్కరించబడుతున్నాయని సంతోషం వ్యక్తపరిచారు. రాబోయే రోజులలో జిల్లా స్థాయిలో ప్రతి జిల్లాలో ఒక సెంటర్ ను ఏర్పరచి వాటి ద్వారా సమస్యల పరిష్కారం మరింత వేగవంతం చేయాలనీ రాష్ట్ర మాజీసైనికుల అసోసియేషన్ నాయకులను మరియు మాజీసైనికులు ముందుకు రావాలని మరియు సేవలను గుర్తించి కృషిచేయాలని రెడ్డి వర ప్రసాద్ పిలుపు నిచ్చారు. దుఃఖముతో వచ్చినవారు తమ సమస్యకు పరిష్కారం పొందుకొని సంతోషంగా తిరిగి వెళుతున్నారని ఎగ్జిక్యూటివ్ కమిటీ వారు తెలియచేశారు. ఈ సమావేశం లో ఉపాధ్యక్షులు మంత్రు నాయక్, సంయుక్త కార్యదర్శి ఇషయ్య, కోశాధికారి ఆర్ఆర్ వి రెడ్డి, కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ నరసింహ రావు, శివనాగేశ్వర రావు, వెంకటరావు, హుస్సేన్ మరియు మాజీసైనికులు పాల్గొన్నారు. వందేమాతరం గీతం తో ప్రారంభమైన సమావేశం జనగణమన గీతం తో ముగిసింది.

## భారీగా ట్రాఫిక్ జామ్

**క్రైమ్ కౌంటర్ న్యూస్**
**....మార్కాపురం జిల్లా.....**



రాచర్ల మండలం జేపీ చెరువు గ్రామ సమీపంలోని శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయానికి శనివారం భక్తులు భారీగా తరలివచ్చారు. వాహనాల రద్దీ కారణంగా రాకపోకలు స్తంభించాయి. సమాచారం అందుకున్న ఎస్సై కోటేశ్వరరావు, పోలీసు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ను పునరుద్ధరించారు. వేసవి సెలవులు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వస్తున్నారని, దైవదర్శనం కోసం రెండు గంటలకు పైగా సమయం పడుతోందని భక్తులు తెలిపారు.

## కేజీబీవీల్లో బదిలీలు నిలిపివేయాలి : ఏపీటీఎఫ్

**ఇంటర్నెట్ డెస్క్:** సాధారణ బదిలీలకు ప్రభుత్వం మార్గదర్శకాలు ఇవ్వకపోయినా సమగ్రశిక్ష అధికారులు మౌఖిక ఆదేశాలతో కేజీబీవీ టీచర్లకు నిర్బంధంగా చేపట్టిన బదిలీల ప్రక్రియను నిలుపుదల చేయాలని ఏపీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.హృదయరాజు, ఎస్.చిరంజీవి డిమాండ్ చేశా రు. శుక్రవారం విజయవాడలో సమగ్రశిక్ష కార్యాలయంలో కేజీబీవీ కార్యదర్శి డి.దేవానందరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. మినిమం టైమ్ స్కేలుపై పనిచేస్తూ... ఉ ద్యోగ భద్రత కూడా లేని కేజీబీవీ ప్రిన్సిపాళ్లు, టీచర్లు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు.






# వేటపాలెంలో వివాదాస్పద స్మశాన స్థల పరిశీలన

**వేటపాలెం, మే 9 (క్రైమ్ కౌంటర్ ):** వేటపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని వివాదాస్పద స్మశాన వాటిక స్థలాన్ని శనివారం అధికార యంత్రాంగం పరిశీలించింది. స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, అభ్యంతరాల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ స్థల పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోతో పాటు పంచాయతీ సిబ్బంది స్థలాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి సమస్యకు సంబంధించిన వివరాలు, అభ్యంతరాలను తెలుసుకున్నారు. స్థలానికి సంబంధించిన రికార్డులు, భూవివరాలు, ప్రస్తుత పరిస్థితులను సమగ్రంగా పరిశీలించిన అనంతరం పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు అధికారులు తెలిపారు. సమస్యను చట్టబద్ధంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# నూతన వధూవరులను దీవించినా లావణ్య దీప్తి






**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** శనివారం పెదకూరపాడు మండలం బుచ్చయ్యపాలెం గ్రామ నాయకులు కొల్లి వెంకటేశ్వరరావు కుమారుడు రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ సతీమణి భాష్యం లావణ్య మరియు కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు జానీ ,సీనియర్ నాయకులు కంచేటి సాయి, మంచినేని రాజా, పెదకూరపాడు నియోజకవర్గ యువ నాయకులు పరుచూరి నాగబాబు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు షేక్ ముంతాజ్, అధికార ప్రతినిధి నాదెండ్ల కల్పన, నెల్లూరి మల్లికార్జున్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నెల్లూరు కలెక్టర్ హిమాన్షు ఫస్ట్ ర్యాంకు

**నెల్లూరు, కంచర్ల మల్లికార్జునరావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**భార్యా భర్తలైన నెల్లూరు, పల్నాడు జిల్లా కలెక్టర్లు హిమాన్షు శుక్లా, కృతికా శుక్లా తమదైన మార్క్ చూపిస్తున్నారు. సరికొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడమే కాకుండా ఫైల్ క్లియరెన్స్ లోనూ టాప్ లో ఉన్నారు. మార్చి 11 నుంచి మే 5వ తేదీ వరకు ఒక్కో ఫైల్ క్లియర్ చేయడానికి హిమాన్షు 4.59 గంటలు, కృతికా 7.65 గంటల టైం తీసుకున్నారు. ఫైల్ క్లియరెన్స్ లో ఈ ఇద్దరు కలెక్టర్లు మొదటి రెండు ర్యాంకులు సాధించడం విశేషం.



# మహిళల రక్షణే పోలీసుల ప్రాధాన్యత

## తాడిపత్రి అదనపు పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ కుమార్ చౌదరి,!!







**పెద్దవడుగూరు మే 09 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మహిళలు మరియు చిన్నారుల భద్రతపై అవగాహన కల్పించడం పోలీసు శాఖ ముఖ్య ఉద్దేశమని తాడిపత్రి అదనపు పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ కుమార్ చౌదరి పేర్కొన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ పి. జగదీష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు శనివారం పెద్దవడుగూరు మండల కేంద్రంలో మహిళల భద్రత, స్త్రీ రక్ష పోర్టల్, శక్తి బృందాల సేవలు, గంజాయి నియంత్రణ మరియు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. గృహహింస, వేధింపులు, సైబర్ మోసాలు, మరియు బాల్య వివాహాల వంటి సామాజిక అరిష్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అపరిచితులకు బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారం పంచుకోకూడదని హెచ్చరించారు. ప్రయాణాల్లో ఉన్నప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వేధింపులు ఎదురైతే భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. స్త్రీల రక్షణ కోసం ప్రభుత్వం కల్పించిన పోక్సో చట్టం, ఆస్తి హక్కుల గురించి వివరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో వెంటనే 112 నంబరుకు ఫోన్ చేయాలని లేదా స్థానిక పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంత మహిళల్లో ధైర్యం, స్వీయరక్షణ భావన పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని వారు పేర్కొన్నారు. అనంతరం మహిళలకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దవడుగురు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామసుబ్బయ్య, సబ్ ఇన్స్పెక్టర్లు ఆంజనేయులు, చంద్రశేఖర్ రెడ్డి, వెలుగు విభాగం అధికారి వెంకటరామిరెడ్డి, ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు వెంకటలక్ష్మి, మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు మరియు మండల మహిళలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ప్రజలకు మంచి చేయాలనే తపన మరువలేనిది







**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం:** 80వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని బెల్లంకొండ మండలం గంగిరెడ్డిపాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు లింక్ రోడ్లు,సీసీ రోడ్లు,డ్రైన్ ల నిర్మాణం కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నియోజకవర్గంలో ఇప్పటికే 60శాతం రోడ్లను నిర్మించామన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని ముఖ్యమంత్రి గారికి వివరిస్తామన్నారు. రానున్న రోజుల్లో గ్రామాలకు అవసరమైన నిధులను తెచ్చి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల వద్దకు ప్రవీణ్ 100రోజులు 100 గ్రామాలు కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు,విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పనిచేయాలన్నారు. గ్రామ నాయకులతో సమావేశమై కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. గ్రామంలోని కార్యకర్తల ఇళ్లలో జరిగిన కార్యక్రమాల నేపథ్యం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాలతో మాట్లాడారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య తలెత్తినా వారికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,మండల,గ్రామ అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రావూరుపేట హైవేలో పైప్‌లైన్ లీకేజ్.. ప్రమాదాలపై స్థానికుల ఆందోళన

**వేటపాలెం, మే 9 (క్రైమ్ కౌంటర్):** వేటపాలెం మండలం రావూరుపేట హైవేలోని మూడు రోడ్ల రహదారి కూడలి వద్ద ఎత్తిపోతల పథకం పైప్‌లైన్ లీక్ అవుతుండటంతో రహదారిపై నీరు చేరి ప్రమాదాలకు కారణమవుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పైప్‌లైన్ నుంచి నిరంతరం నీరు మురళిపోవడంతో రహదారి జారుడుగా మారిందని, హైవేపై వేగంగా వెళ్లే వాహనాలు అదుపుతప్పే ప్రమాదం ఉందని తెలిపారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటనకు కూడా ఈ లీకేజ్ ఒక కారణమై ఉండొచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మూడు రోడ్ల కూడలి వద్ద హైవే పై లైట్లు రాత్రి సమయంలో వెలగకపోవడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. చీకటి కారణంగా ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పైప్‌లైన్ లీకేజ్‌ను మరమ్మతు చేయడంతో పాటు హైవే లైట్లను పునరుద్ధరించి ప్రమాదాలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.



# నెల్లూరు జిల్లా సింగనపల్లి వద్ద బస్సు బోల్తా.. పలువురికి గాయాలు..




**మే 09 క్రైమ్ కౌంటర్ న్యూస్):** నెల్లూరు: మర్రిపాడు మండలం సింగనపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదం సంభవించింది. 565వ జాతీయ రహదారిపై ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులకు తీవ్రగాయాలు అయ్యాయి. బాధితులను స్థానికులు ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. అయితే, ప్రమాదం ఏ విధంగా జరిగింది, ఎంత మంది గాయపడ్డారనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రమాదం గురించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా....** పై ఫోటోలోని గుర్తుతెలియని వయసు సుమారు 45 నుండి 50 సంవత్సరాల వయసు వయసు కలిగి, రంగు చామన చాయ, పుట్టుమచ్చలు చాతి మధ్యలో ఒకటి మరియు కుడి మెడ పైన ఒకటి కలవు, కుడి కన్ను మెల్లకన్ను ఉన్నద. గుర్తుతెలియని మగ వ్యక్తిని తేదీ 09.05 .2026 రాత్రి సుమారు ఒంటిగంట సమయంలో బేస్తవారిపేట నుండి మోక్షగుండం హైవే 544 ఖ , ఓంకారపురం దగ్గర గుర్తుతెలియని వాహనం గుద్దడం వలన అక్కడికక్కడే మరణించినాడు. పై వ్యక్తిని గుర్తుపట్టినట్లయితే వెంటనే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేసి తెలియపరచగలరు . ఇట్లు బేస్తవారిపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ 9121102189...

## గృహ పట్టణ సమీక్ష సమావేశము




**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,గృహ,**పట్టణ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ స్టడీ టూర్ లో భాగంగా హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ,తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ గృహ – – పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్, నేషనల్ హౌసింగ్ బ్యాంకు, హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ), నేషనల్ బిల్డింగ్స్ కనస్ట్రక్షన్ కార్పొరేషన్ సెంట్రల్ వర్క్స్ పబ్లిక్ డిపార్ట్మెంట్ కెనరా బ్యాంకు తదితర సంస్థల ప్రతినిధులతో అమృత్ అమృత్ 2.శీ ,?స్వచ్ఛ్ భారత్ మిషన్ – అర్బన్ ప్రధానమంత్రి ఆవాస యోజన 2ఓ. ?పీఎం స్వానిధి . ?అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ?పీఎం ఈ– బస్ సేవ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయ సమీకరణ బడ్జెట్ నిర్వహణ మానవ వనరుల సామర్థ్యం
యొక్క పనితీరు పై సమీక్ష
హైదరాబాద్ మెట్రో పురోగతి సమీక్షవంటి పలు అంశాలపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు కేంద్ర రాష్ట్ర అధికార ప్రతినిధులు, పాల్గొన్నారు.

## బి.ఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ప్రభంజనం

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వెల్లూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ ఫలితాలలో కందుకూరుకు చెందిన బి.ఆర్.ఆక్స్‌ఫర్డ్ ఐఐటి ఒ మెడికల్ అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు కైవసం చేసుకున్నారు. ఈ ఫలితాల్లో కళాశాల విద్యార్థులు మానికొండ హర్షిత్ చౌదరి (1171వ ర్యాంకు), పిడికిటి లోకేష్ (8055వ ర్యాంకు), జయ అమృత కీర్తన (8418వ ర్యాంకు),రెడ్డిమాసు తరుణ్ (10076వ ర్యాంకు) ఆల్ ఇండియా స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి విద్యాసంస్థ కీర్తిని చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను,వారికి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని బి.ఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు జి.బాల భాస్కరరావు,బి. నరేంద్ర బాబులు ప్రత్యేకంగా అభినందించారు. క్రమశిక్షణతో కూడిన బోధన, విద్యార్థుల కఠోర శ్రమ వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని వారు కొనియాడారు. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల డీన్, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం సిబ్బంది పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలను తెలియజేశారు.






## కిషోరు బాల బాలికలకు అవగాహన కార్యక్రమం

**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ ,**, కిషోరి వికాసం బంగారు బాల్యం పి వై ఎస్ వై వేసవి సెలవలు శిక్షణా కార్యక్రమం మండల లెవెల్ గ్రామసభ్యులకు ఎంపీడీవో రత్నజ్యోతి అధ్యక్షతనశిక్షణ శనివారం జరిగిశీది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కిషోరి వికాసం 9 వరకు జరిగే ఈ శిక్షణ కార్యక్రమంలో 11 థీమ్స్ మీద ప్రతి మంగళ శుక్ర వారాలలో కిషోరి బాల బాలికలకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. విలేజ్ లెవెల్ లో 10 మంది సభ్యుల తో ఒక కమిటీ ఏర్పాటు చేసి అందరూ కలసిఈ ట్రైనింగ్ సెషన్స్ ను బాగా జరిపించాలని అన్నారు..పట్టణఅ శివనాగరాజు మాట్లాడుతూ 11నుండి18 సం బాలికలను కిషోరిబాలికలు అంటారని వారికి చట్టాల పై అవగాహన కలిగించాలని వాట్సప్ గ్రూప్స్ గురించి పోక్సో చట్టం గురించి చెప్పారు. వెలుగు ఏపీఎం సురేష్ మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమం కిషోరి బాలికలకు ఎంతో అవసరమైనధని మండలం విలేజ్ లెవెల్ లో దీని పైన అవగాహన కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. సిడిపిఓ ఉషారాణి మాట్లాడుతూ కిషోరి వికాసం లో 11 థీమ్స్ గురించి చెప్పి ఈ రోజు కార్యక్రమం లో ఉన్న 9 థీమ్స్ గురించి వివరించారు ప్రతి సచివాలయం లో ప్రతి మంగళ శుక్ర వారాలలో అందరూ కలిసి ఈ శిక్షణా కార్యక్రమమును చక్కగా చేయాలని పేర్కొన్నారు . మెప్మా సి ఓ సూరత్న మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమము కిషోరి బాల బాలికలకు ఎంతో ఉపయోగ పడుతుంది అని అందరినీ సమావేశపరిచి వారికి అవగాహన కలిగించడం లో మా వంతు గా సపోర్ట్ ఇస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ షకీలాబేగం ,లక్ష్మీదేవి అంగన్వాడీ కార్యకర్తలు మండల లెవెల్ విలేజ్ లెవెల్ కమిటీ సభ్యులు అందరూహాజరయ్యారు.

## డాక్టర్ మువ్వా కొండయ్యకు నివాళులు ఎమ్మెల్యే ఇంటూరి వలేటివారిపాలెం



**క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, హోమియో డాక్టర్ గా సుదీర్ఘకాలం సేవలందించిన మువ్వా కొండయ్య అనారోగ్యంతోకన్నుమూశారు. ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు బడేవారిపాలెంలో, కొండయ్య భౌతికకాయానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మువ్వా కొండయ్య హోమియో డాక్టర్ గా కందుకూరు ప్రాంత ప్రజలకు మంచి సేవలు అందించారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. సిపిఎం పార్టీ నాయకుడిగా, అనేక ప్రజా పోరాటాల్లో పాలుపంచుకుని, పేదల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. డాక్టర్ కొండయ్య తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

## సీఐఐ వార్షిక సమావేశానికి హాజరు

**అమరావతి, మే 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సీఎం చంద్రబాబు 11వ తేదీన(సోమవారం) ఢిల్లీ వెళ్తున్నారు. అక్కడ జరిగే భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) వార్షిక సమావేశంలో ప్రసంగించనున్నారు. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా ఆయన కలుస్తారని అధికార వర్గాలు వెల్లడించాయి. గోదావరి జలాల పంపిణీపై పునఃసమీక్షించేందుకు ప్రత్యేక ట్రైబ్యునల్‌ను నియమించాలని సీఎం ఆయన్ను కోరనున్నారు. గోదావరి నదిపై తెలంగాణ నిర్మిస్తున్న సమ్మక్క సారలమ్మ ప్రాజెక్టును నిరోధించాలని, కృష్ణా నదిపై ఆల్మటి డ్యాం నీటి నిల్వను 519.6 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచాలన్న కర్ణాటక ప్రయత్నాలను కూడా అడ్డుకోవాలని అభ్యర్థిస్తారు.




## ట్రాఫిక్ సిబ్బందికి కూలింగ్ కిట్ అందజేత




**క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్ ,**పట్టణ పరిధిలో మండుటెండలు సైతం లెక్కచేయకుండా ట్రాఫిక్ నియంత్రణ కోసం పనిచేస్తున్న ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి వేసవి తాపం నుండి ఉపశమనం అందించే ఆలోచనతో సిఐ షేక్ అన్వర్ భాష, క టౌన్ ఎస్సై పులి శివ నాగరాజు లు చలువ కళ్లద్దాలు, తెలుగు రంగు టోపీ, వాటర్ బాటిల్ లను ట్రాఫిక్ సిబ్బందికు అందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎండలు బాగా ఎక్కువగా ఉండటం వలన డిహైడ్రేషన్ గురవుతారనీ, వాటర్ బాటిళ్లు,ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు క్యారీ చేస్తూ జాగ్రత్తలు తీసుకుంటూ వడదెబ్బకు గురికాకుండా ఉండాలని సిబ్బందికి సూచించారు. పట్టణ ఎస్సై మాట్లాడుతూ ట్రాఫిక్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తగు జాగ్రత్తలు నిమిత్తం కూలింగ్ పరికరాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

## మువ్వా కొండయ్యకు సిపిఐ నేతల నివాళి



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**సిపిఎం నేత మువ్వ కొండయ్య ఆరోగ్య రీత్యా శుక్రవారం మరణించారు విషయం తెలుసుకున్న సిపిఐ నేతలు బడేవారిపాలెంలోని కొండయ్య స్వగృహం వద్ద ఉన్న ఆయన మృతదేహానికి పూలమాలలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు మాట్లాడుతూ సిపిఎం పార్టీ నాయకుడిగా, అనేక ప్రజా పోరాటాల్లో పాలుపంచుకుని, పేదల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని ఆయన తెలిపారు. డాక్టర్ గా ఆనాటి కాలంలోనే పేద ప్రజలకు వైద్యం అందించి సేవలందించిన ఘనత కొండయ్యది అని ఆయన అన్నారు. ఆయన మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు అని ప్రజా సమస్యలకు గల మెత్తే గొంతు మూగబోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనకు నివాళులర్పించిన వారిలో సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి యర్రంశెట్టి ఆనందమోహన్, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు చేవూరి దుర్గాప్రసాద్, సిపిఐ నాయకులు రామ్మూర్తి తదితరులు ఉన్నారు.




## పోలీసులపై ఆరోపణలు తీవ్ర ఆందోళనకరం

**అమరావతి, మే 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విజయవాడ పటమట పోలీసులు ఓ ప్రైవేట్ హోటల్లో వ్యక్తులను అక్రమంగా నిర్బంధించి, సెటిల్‌మెంట్లు చేస్తున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిల్‌పై హైకోర్టు స్పందించింది. పోలీసులపై వచ్చిన ఆరోపణలు తీవ్ర ఆందోళకరంగా ఉన్నాయని వ్యాఖ్యానించింది. సదరు హోటల్‌తో పాటు పటమట పోలీస్‌స్టేషన్ సీసీ టీవీ ఫుటేజీలను భద్రపరచాలని ఆదేశించింది. తదుపరి విచారణను జూన్‌కి వాయిదా వేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్, జస్టిస్ ఎన్. జయసూర్య ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులిచ్చింది. విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్(కార్తికేయ ప్రైడ్)లో వ్యక్తులను నిర్బంధించి అడిషనల్ డిప్యూటీ కమిషనర్ మురళీకృష్ణ, పటమట ఎస్‌హెచ్‌వో పవన్ కిశోర్ విచారణలు, సెటిల్‌మెంట్లు చేస్తున్నారని, దీనిపై సీబీఐ విచారణకు ఆదేశించాలని పల్నాడు జిల్లాకు చెందిన కర్నాటి వీరభద్రరావు పిల్ వేశారు. ఈ ఏడాది మార్చి 1 నుంచి మే 1 వరకు హోటల్ సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని కోరారు. గురువారం పిటిషనర్ తరఫు న్యాయవాది పి.మల్లికార్జునరావు వాదనలు వినిపిస్తూ.. పోలీసులు పిటిషనర్‌ను సైతం అదే హోటల్‌లో నిర్బంధించారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. పోలీసుల తరఫున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది తిరుమాను విష్ణుతేజ వాదనలు వినిపిస్తూ... పిల్‌కు విచారణార్హత లేదన్నారు. ఇదే అభ్యర్థనతో సింగిల్ జడ్జి వద్ద పిటిషన్ దాఖలైందని తెలిపారు. పిటిషనర్‌ను ఓ కేసులో అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చామని చెప్పారు. పిటిషనర్‌వి నిరాధార ఆరోపణలని అన్నారు. పిటిషనర్ చేస్తున్న ఆరోపణలపై వివరాలు తెప్పించుకొని కోర్టు ముందుంచేందుకు సమయం ఇవ్వాలని కోరారు.

# సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ వార్షిక దినోత్సవం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వార్షిక దినోత్సవం సందర్భంగా కందుకూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వార్షిక దినోత్సవం శనివారం జరిగిశీ ది. ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలేటి శ్రీధర్ నాయుడు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రమం న్యాయవాదులు వార్షిక దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని ఈ సంవత్సరం సీనియర్ న్యాయవాది బక్కమంతుల. వెంకటేశ్వర్లు ఆతిథ్యంను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన కందుకూరు అడిషనల్ డిస్టిక్ మున్సిపల్ మెజిస్ట్రేట్ ఎన్.నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ న్యాయమూర్తులు,న్యాయవాదులు ఎంతో మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ విధమైన వార్షిక దినోత్సవాన్ని జరుపుకోనటం అభినందించదగ్గ విషయమని, కందుకూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులందరినీ ఒకే చోట చూడటం ఆనందంగా ఉందని తెలిపారు.ఆతిథ్యం అందించిన బివికు అభినందనలను తెలియజేశారు. ఉదయగిరి కోర్టు మెజిస్ట్రేట్ జె. అంజయ్యమాట్లాడుతూ ఒకప్పుడు ఈ కందుకూరు బార్ అసోసియేషన్ లోనే న్యాయవాదిగా పనిచేసినందు వలన ప్రేమతో ఈ యాన్యువల్ ఫంక్షన్ కు నన్ను ఆహ్వానించిన బి.వి కు కందుకూర్ బారాసోసియేషన్ సభ్యులందరికీ ధన్యవాదాలను తెలియజేస్తున్నానని అన్నారు. సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ డి.రమేష్ బాబు మాట్లాడుతూ సాంప్రదాయంగా న్యాయవాదులు ఇటువంటి కార్యక్రమంలో అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బెజవాడ కృష్ణయ్య,సీనియర్ న్యాయవాదులు వై.సాంబశివరావు, కె.వి.లక్ష్మీనారాయణ, సన్నెబోయిన శ్రీనివాసరావు,గౌడపేరి కోటేశ్వరరావు,లింగాబత్తిన బ్రహ్మయ్య, పి.భాస్కరరావు, టి.తిరుమలరావు, బట్టరుశెట్టి సాయి శంకర్, ముప్పవరపు కిషోర్, ఎస్ పవన్ కుమార్, షేక్ సంసుద్దీన్, చుండి.మురళీధర్, డి.మాధవరావు, పోకూరి.కోటయ్య, పండిత్.సంపత్ కుమార్,పెట్లూరి. మురళి, ఎస్.కె జమీర్,మహిళా న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సంవత్సరం ఎంతో ఘనంగా ఆతిథ్యం అందించిన సీనియర్ న్యాయవాది బక్కమంతుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ సంవత్సరం నాకు అవకాశం కల్పించిన కందుకూరు బార్ అసోసియేషన్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలను తెలియజేస్తున్నానని ప్రతి సంవత్సరం ఇదే విధంగా ఐక్యమత్యంగా బార్ అసోసియేషన్ వార్షిక దినోత్సవాన్ని జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

# ఏపీబీజేఏ మైలవరం నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షులుగా వి. వెంకట్, ప్రధాన కార్యదర్శిగా దాసి ప్రతాప్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపినఏపీ డబ్ల్యూ జే ఎఫ్ నాయకులు



APBJA మైలవరం నియోజకవర్గం అధ్యక్షులు వి.వెంకట్

APBJA మైలవరం నియోజకవర్గం కార్యదర్శి డి.ప్రతాప్

**ఎన్టీఆర్ జిల్లా,మైలవరం నియోజకవర్గం,మే 09(క్రైం కౌంటర్ డెస్క్):**ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఏపీబీజేఏ మైలవరం నియోజకవర్గ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. శనివారం మధ్యాహ్నం ప్రజా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ప్రకటన చేశారు. మైలవరం నియోజకవర్గం అధ్యక్షులుగా వుయ్యురు వెంకట్ (సాక్షి టీవీ), ప్రధాన కార్యదర్శిగా దాసి ప్రతాప్ (6 టీవీ ) కోశాధికారిగా కాలగడ్డ మనోహర్ (వీ టీవీ), సహాయ కార్యదర్శిగా అవుట్ సుశీల్ దేవ్ (మెగా 9 టీవీ), ఉపాధ్యక్షులుగా ఎం రమేష్ ( రాజ్ న్యూస్) కమిటీ సభ్యులుగా గుంజి నాగరాజు ( 10 టీవీ), రాజీవ్ రాజ్ లను (వే టు న్యూస్) వారిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఎం.రాఘవులు మాట్లాడుతూ ఈ కమిటీ ఏపీడబ్ల్యూజేఫ్ ఆధ్వర్యంలో పనిచేస్తుందని ఎలక్ట్రాన్ మీడియా రంగంలో ఉన్న జర్నలిస్టుల సమస్యలపై ఈ కమిటీ పని చేస్తుందని వివరించారు. మే 17న జరిగే ఏపీడబ్ల్యూఎఫ్ ఎన్టీఆర్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ మైలవరం నియోజకవర్గ కమిటీ గౌరవ అధ్యక్షులు టంగుటూరి శ్రీనివాస్, అధ్యక్షులు షేక్ సల్మాన్, ప్రజా ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు అవుటి బాబు, ప్రధాన కార్యదర్శి చల్లా రవీంద్ర, ప్రజా ప్రెస్ క్లబ్ మీడియా కోఆర్డినేటర్ పల్లె నరేష్ తదితరులు పాల్గొన్నారు.




ఏపీ బీ జే ఏ (APBJA) మైలవారం నియోజకవర్గం నూతన కమిటీ

# 18 వరకు ఇంజనీరింగ్.. 19, 20 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశ పరీక్షలు

## 3,55,008 మంది విద్యార్థుల దరఖాస్తు
## ఏపీ, హైదరాబాద్‌ల్లో 142 పరీక్షా కేంద్రాలు
## ఒక్క నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ
## 23న ప్రాథమిక కీ, జూన్ 1న ఫలితాలు



**మే 09 క్రైమ్ కౌంటర్ న్యూస్)::**రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కళాశాలల్లో సీట్ల భర్తీ కోసం ఈ నెల 12 నుంచి 20 వరకూ ఏపీ ఈఏపీసెట్–2026 నిర్వహించనున్నట్లు ఏపీఈఏపీసెట్ చైర్మన్, జేఎన్టీయూకే వీసీ సీఎస్ఆర్కే ప్రసాద్ పేర్కొన్నారు. ఈ ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షకు మొత్తం 3,55,008 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కాకినాడ జిల్లా జేఎన్‌టీయూకేలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈఏపీసెట్ వివరాలను ఆయన వెల్లడించారు. ఇంజనీరింగ్‌కు 2,75,794 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీకి 78,421 మంది, రెండింటికీ 792 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు ఈ నెల 12 నుంచి 18 వరకూ 10 సెషన్లలో, అగ్రికల్చర్ ఫార్మసీ విద్యార్థులకు 19, 20 తేదీల్లో నాలుగు సెషన్లలో ఎంట్రన్స్ పరీక్షలు జరుగుతాయని, 16, 17 తేదీల్లో ఎలాంటి పరీక్షలు జరగవని వివిరించారు. గత నెల 28న విద్యార్థులకు అడ్మిట్ కార్డులను విడుదల చేశామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌ల్లో 142 పరీక్షా కేంద్రాల్లో ఈఏపీసెట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ఉర్దూ మీడియం విద్యార్థులకు కర్నూలులోని కేవీ సుబ్బారెడ్డి కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని కేటాయించామన్నారు. 23న ప్రాథమిక కీ విడుదల చేస్తామని, 25 వరకూ అభ్యంతరాలను స్వీకరిస్తామని, జూన్ 1న ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవడంలో ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని స్పష్టం చేశారు.

విద్యార్థులు తమ హాల్‌టిక్కెట్లను http://cets.apsche.ap.gov.in వెబ్‌సైట్‌తో పాటు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ 9552300009 నెంబరుకు 'హాయ్' అని మెసేజ్ పెట్టి పొందవచ్చని ఏపీఈఏపీసెట్ చైర్మన్ ప్రసాద్ తెలిపారు.

పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ జరుగుతాయని, విద్యార్థులు రెండు గంటలు ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కన్వీనర్ ప్రొఫెసర్ ఎన్.మోహన్‌రావు తెలిపారు.

ఏపీఈఏపీసెట్‌పై సందేహాలను నివృత్తి చేసుకోవడానికి 0884 2359599, 2342499 నెంబర్ల ద్వారా సంప్రదించాలని కన్వీనర్ సూచించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు కాలిక్యులేటర్లు, సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తమ వెంట తీసుకెళ్లకూడదన్నారు. మాక్ టెస్టులకు హాజరైతే ఆన్‌లైన్ పరీక్షపై అవగాహన పెరుగుతుందన్నారు. సమావేశంలో ఓఎస్డీ కోటేశ్వరరావు, కోకన్వీనర్లు పాల్గొన్నారు.

### ఈసెట్‌లో 91.72శాతం మంది అర్హత
### హైదరాబాద్ ఫస్ట్... విజయనగరం లాస్ట్
### ఐదు ప్రశ్నలకు సమాధానాల్లో సవరణ

అమరావతి, అనంతపురం ఉన్నత విద్య, డిప్లమో అనంతరం రెండో సంవత్సరం బీటెక్‌లో చేరేందుకు వీలు కల్పించే ఏపీఈసెట్‌లో 91.72 శాతం మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ఏప్రిల్ 23న రాష్ట్రవ్యాప్తంగాను, హైదరాబాద్‌లోను రెండు సెషన్లలో జరిగిన ఏపీఈసెట్ పరీక్ష ఫలితాలను మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం ఎక్స్ ద్వారా, అనంతపురం జేఎన్‌టీయూ నుంచి ఏపీఈసెట్ చైర్మన్ సుదర్శన రావు, కన్వీనర్ దుర్గాప్రసాద్ విడుదల చేశారు. ఈసెట్‌కు మొత్తం 33,751 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా 32,434 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 29,750 (91.72శాతం) మంది అర్హత సాధించారు. రాష్ట్రంతో పాటు హైదరాబాద్‌లోనూ ఈసెట్ పరీక్ష నిర్వహించారు. బాలురతో పోలిస్తే బాలికలు ఎక్కువశాతం ఉత్తీర్ణత సాధించారు. బాలురు 90.93 శాతం, బాలికలు 93.34 శాతం ఉత్తీర్ణత సాధించారు.ఫలితాలలో హైదరాబాద్ 97.17 శాతం ఉత్తీర్ణతతో మొదటిస్థానంలో నిలిచింది. 95.43 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా రెండోస్థానంలో నిలిచింది. 87.33 శాతం ఉత్తీర్ణతతో విజయనగరం చివరి స్థానంలో నిలిచింది. ఉదయం సెషన్ ప్రశ్నాపత్రంలో 6 ప్రశ్నలపై 7 అభ్యంతరాలు వచ్చాయి. కానీ వాటి ఆధారంగా సమాధానాల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. మధ్యాహ్నం సెషన్ ప్రశ్నాపత్రంలో 16 ప్రశ్నలపై 16 అభ్యంతరాలు వచ్చాయి. వాటిలో 5 ప్రశ్నలకు సమాధానాల్లో సవరణ చేసినట్లు విద్యాశాఖ తెలిపింది.



# గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున శనివారం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు.కందుకూరు కోవూర్ రోడ్డు లో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్లో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమానికి విచ్చేసిన గర్భిణులకు వేరుశనగ ముద్దలు, అరటి పండ్లు, యాపిల్, పండ్లు,బత్తాయి పండ్ల తోపాటు గొడుగు,వాటర్ బాటిల్ ను అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ స్టెల్లా కారుణ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ మానవతా సంస్థ ద్వారా గర్భిణీ స్త్రీలకు మానవత సమస్య ద్వారా పౌష్టికాహారాన్ని అందించాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ప్రెసిడెంట్ గుర్రం చిన్న అల్లూరయ్య మాట్లాడుతూ మానవత ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్. ఇంటూరి పద్మావతి, మానవతా సంస్థ చైర్మన్ శశిధర్ రెడ్డి, అధ్యక్షులు గుర్రం చినఅల్లూరయ, ట్రెజరర్ ఓరుగంటి శివ శంకర్ రావు, సెక్రెటరీ గౌస్ మొయిద్దీన్, వైస్ చైర్మన్ మాలకొండయ్య, డైరెక్టర్స్ కే.రమేష్ ,మేమిడి నాగరాజు, చిత్తూరు వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు .

# అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఆమంచి కృష్ణమోహన్



**చీరాల, మే 9 (క్రైమ్ కౌంటర్):** కావూరి వారిపాలెం గ్రామంలోని పాలిబోయినావారి పాలెంలో నిర్వహించిన అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో చీరాల మాజీ శాసనసభ్యుడు ఆమంచి కృష్ణమోహన్ పాల్గొన్నారు.శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామ ప్రజలు, భక్తులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న ఆయన గ్రామాభివృద్ధి, ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్ధనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో కాంగ్రెస్ కనుమరుగు: సత్యకుమార్

**మే 09 క్రైమ్ కౌంటర్ న్యూస్):**రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందని మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యానించారు. వరుస ఓటములతో ఇప్పటికే ఉనికి కోల్పోయి ఇతర పార్టీలపై అధారపడి ఒకట్రెండు స్థానాల్లో పోటీ చేయాల్సిన పరిస్థితి ఆ పార్టీకి ఏర్పడిందన్నారు. తిరుపతిలోని తాతయ్యగుంట గంగ జాతర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సారెను సమర్పించిన ఆయన ఆలయం బయట మీడియాతో మాట్లాడారు. దేశంతోపాటు రాష్ట్రాలను సంవత్సరాలపాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ పలుమార్లు రాష్ట్రపతి పాలన తీసుకొచ్చిందన్నారు. రాష్ట్రంలో ఎన్టీ రామారావు ప్రభుత్వాన్ని కూలదోసిన విషయాన్ని గుర్తుచేశారు. అటువంటి కాంగ్రెస్‌కు ఇప్పుడు ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడే అర్హత లేదని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడమే డీఎంకేకి శాపంగా మారి అధికారాన్ని కోల్పోయిందని తెలిపారు. తమిళనాడులో జగన్ ఫొటోతో విజయ్ గెలిచాడంటూ వైసీపీ నేతలు చెప్పుకోవడం వారి మానసిక స్థితిని తెలియజేస్తోందని మంత్రి ఎద్దేవా చేశారు.



## ఆవో ఉర్దూ సీఖే కార్యక్రమం విజయవంతం

**- ఉర్దూ భాష ప్రాధాన్యతపై అవగాహన**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న - ఏపీ స్టేట్ ఉర్దూ అకాడమి చైర్మన్ ఫరూక్ షిబ్లీ**



**ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటీ,మే 09(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఆవో ఉర్దూ సీఖే" కార్యక్రమంపై ఆల్తాఫ్ బాబా ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉర్దూ బోర్డు చైర్మన్ షిబ్లీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా చైర్మన్ షిబ్లీ మాట్లాడుతూ ఉర్దూ భాష గొప్పతనం, సాహిత్య వైభవం, ప్రతి ఒక్కరికీ భాషా పరంగా ఉన్న ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగు, ఇంగ్లీష్ భాషలతో పాటు ఉర్దూ భాషను కూడా ప్రభుత్వ లోగోతో చేర్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

అలాగే, ఉర్దూ భాష అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మదరసా విద్యార్థులకు ఉర్దూ పుస్తకాలను పంపిణీ చేశారు.

పరిటాల, కేతనకొండ, ఇబ్రహీంపట్నం ప్రాంతాల నుండి హజ్రత్‌లతో కలిసి వచ్చిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉర్దూ భాష పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ నాయకులు అప్సర్,ఏఎంసీ డైరెక్టర్ ఉమా మహేశ్వరావు,కో ఆప్షన్ సభ్యులు మహబూబ్, మాత గురువులు రజ్వీ తోపాటు తదితర మదర్స నిర్వాహకులు పాల్గొన్నారు.

# 2 లక్షల మందికి ఇళ్ల స్థలాలు

**పల్లెల్లో 3, పట్టణాల్లో 2 సెంట్ల పంపిణీ**

**లబ్ధిదారులు అంగీకరిస్తే ప్రస్తుత లే-అవుట్లలోనే**

**ఇబ్బందులు లేనిచోట్ల భూసేకరణ, సమీకరణ**

**వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడండి**

**కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం**



**అమరావతి, మే 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడంతోపాటు అవసరమైన వారికి ఇళ్లు కూడా నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రెండో రోజు కలెక్టర్ల సదస్సులో సంక్షేమ శాఖలు, రెవెన్యూ, హౌసింగ్, సమ్మర్ యాక్షన్ ప్లాన్... తదితర అంశాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. 'పల్లెల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాల్సి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాల్సి ఉంటుంది. లబ్ధిదారులు అంగీకరిస్తే.. వారికి ప్రస్తుతం ఉన్న లే-అవుట్లలోనే 3 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వండి. ప్రస్తుత లే-అవుట్లలో ఉండటానికి ఇష్టపడని వారికి ఇబ్బందులు లేని చోట్ల భూసేకరణ, అవసరమైతే ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో సమీకరణ చేసి ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి సంతృప్త స్థాయిలో జరగాలి. ఇళ్ల నిర్మాణాలను కూడా వేగవంతం చేయాలి. అలాగే ఆగస్టు 15లోగా రాష్ట్రంలో 2.50 లక్షల ఇళ్లను పూర్తి చేసి.. లబ్ధిదారులతో సామూహిక గృహ ప్రవేశాలు చేయించాలి. డిసెంబరు కల్లా మరో 2.38 లక్షల ఇళ్లను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి. ఇప్పుడు కట్టేవి కాకుండా కొత్తగా మరో 10 లక్షల ఇళ్లను కేంద్రం మంజూరు చేయనుంది. వాటన్నింటినీ 2027, డిసెంబరు నాటికి పూర్తిచేసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి' అని ముఖ్యమంత్రి రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న లే-అవుట్లలోని స్థలాలను గత ప్రభుత్వం లబ్ధిదారుల పేరిట రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిందని, ఇప్పుడు వాటిని మార్చడానికి వీల్లేదని కలెక్టర్లు చెబుతున్నారని మంత్రి అచ్చెన్నాయుడు సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై సీసీఎల్ఏ జయలక్ష్మి స్పందిస్తూ.. లే-అవుట్లలో ఇళ్లు నిర్మించుకోని లబ్ధిదారులను అనర్హులుగా ప్రకటించి వారికిచ్చిన ఇళ్ల స్థలాలను రద్దు చేయవచ్చని చెప్పారు. ఈ విషయాన్ని సీసీఎల్ఏ, సీఎస్ త్వరగా పరిష్కరించాలని సీఎం ఆదేశించారు.ఆ ఇళ్లన్నీ క్రమద్ధీకరించాలి..ప్రభుత్వ స్థలాలు, కొండ ప్రాంతాల్లో నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఒక్క విజయవాడలోనే 60 వేల మందికి, విశాఖపట్నంలో 30 వేల మందికి ఇళ్లను క్రమబద్ధీకరించి వారికి పట్టాలు ఇచ్చే అవకాశం ఉందని చెప్పారు. క్రమబద్ధీకరణలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. గుంటూరులో 22ఏ కింద చాలా భూములున్నాయని, వాటిని త్వరగా క్లియర్ చేసి అర్హులకు కేటాయించాలని ఆదేశించారు. వచ్చే కలెక్టర్ల సమావేశం నాటికి రాష్ట్రంలో ఏ జిల్లాలోనూ 22ఏ భూ సమస్యలు పెండింగ్ ఉండకూడదన్నారు. కొత్త జిల్లాల్లో డీఆర్వోలు, ఆర్డీవో పోస్టులను భర్తీ చేయాలని, జిల్లా కార్యాలయాలకు భవనాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. అలాగే... విద్య, వైద్యం, విద్యుత్తు ఖర్చుల భారాన్ని తగ్గించి పేదల జీవన ప్రమాణాలు పెంచాలని చంద్రబాబు అన్నారు. రాష్ట్రానికి సోలార్ పవర్ ఓ గేమ్ ఛేంజర్ అని... ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాయితీపై సోలార్ రూఫ్ టాప్‌లు ఇస్తున్నందున ఆ కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీలకు ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ విభాగంతో సమన్వయం చేసుకుని నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇప్పించాలన్నారు. విద్యాశాఖ చక్కగా పనిచేస్తుండటంతో ప్రభుత్వ బడుల్లో అడ్మిషన్లు బాగా పెరిగాయని సీఎం ప్రశంసించారు. ఈ ఏడాది ఎన్ఐటీ, ఐఐటీ, ఐఐఎంలో 150 నుంచి 200 వరకు రాష్ట్ర విద్యార్థులకు సీట్లు వస్తున్నాయని, వచ్చే ఏడాది కనీసం 500 మంది సీట్లు సాధించాలని చెప్పారు.

తాగునీటి సమస్య రానీయొద్దు

వేసవి కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ మేరకు అన్ని జిల్లాలకు తగిన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఎక్కడైనా కావాలని సమస్యలు సృష్టిస్తే కేసులు పెట్టాలని చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో సత్యసాయిబాబా తాగునీటి ప్రాజెక్టులన్నింటికీ నీటి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో సిమెంట్లు రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు, చెత్త సేకరణ తదితర కార్యక్రమాలు సజావుగా జరుగుతున్నాయని, త్వరలో గ్రామాలకు వైఫై సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని చెప్పారు.

బుడగ జంగాల అంశంపై కేంద్రంతో చర్చిస్తా..

బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చాలనే డిమాండ్ చాలా కాలంగా ఉందని, ఈ సమస్యపై కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతానని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. కేంద్రం నుంచి అనుమతులు వచ్చే వరకు రాష్ట్రంలోని బుడగ జంగాలకు ఉద్యోగాలు మినహా ఎస్సీలకు వర్తించే ప్రయోజనాలన్నింటినీ వారికి కూడా వర్తింపజేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో బీసీ కులాల వెనుకబాటుతనంపై అధ్యయనం చేయడానికి ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. ఆ నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీలకు తగిన రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## ఖరీఫ్‌కు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక

**మే 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో రానున్న ఖరీఫ్ సీజన్ విజయవంతంగా సాగేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాగునీరు సమయానికి అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈమేరకు శుక్రవారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. 'రూ.294కోట్లతో 7.46 లక్షల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలు రాయితీపై సరఫరా చేయనున్నాం. 93వేల క్వింటాళ్ల పచ్చిరొట్ట ఎరువు విత్తనాలు 50శాతం రాయితీతో రైతులకు అందిస్తాం. ఇప్పటికే 30వేల క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీకి సిద్ధం చేశాం. ఈ ఏడాది 1.62 లక్షల క్వింటాళ్ల వరి విత్తనాలను అన్నదాతలకు రాయితీపై రైతుసేవా కేంద్రాల ద్వారా ఈ నెల 15నుంచి పంపిణీని ప్రారంభిస్తాం. 2.20 లక్షల క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను 40శాతం రాయితీపై ఈనెల 20 నుంచి అందిస్తాం. ఇతర విత్తనాలు జూన్ 15నుంచి పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటాం. ఏపీ సీడ్స్ ద్వారా సరఫరా అయ్యే ప్రతి విత్తనాన్ని నాణ్యత పరీక్షలు చేసి, క్షేత్రస్థాయికి పంపుతున్నాం. వరి విత్తనాలకు జిల్లాల వారీగా క్వింటాకు రూ.500నుంచి రూ.వెయ్యి వరకు రాయితీ, చిరుధాన్యాలకు 50శాతం, పప్పుధాన్యాలకు 30శాతం, శనగ 25శాతం, వేరుశనగ, నువ్వులకు 40శాతం, పచ్చిరొట్ట విత్తనాలు 50శాతం రాయితీకి అందిస్తుండగా, ఏజెన్సీ మండలాల్లో గిరిజన రైతులకు 90శాతం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో 80శాతం రాయితీ కల్పిస్తున్నామని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన ఎరువులను సమృద్ధిగా అందుబాటులో ఉంచుతామని, రైతులు ఆందోళన చెందనవసరం లేదని పేర్కొన్నారు. ఎరువులకు ఎక్కడైనా కృత్రిమ కొరత సృష్టిస్తే.. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# పావలా వడ్డీకే విద్యా రుణం!

**నిర్దిష్ట తేదీల్లో 'దీపం' లబ్ధిదారులకు డబ్బులు**

**19న 'మత్స్యకారుల సేవలో..' పంపిణీ**

**'ఐఐటీ' సాధించేలా ఎస్సీ, ఎస్టీ పిల్లలకు శిక్షణ**

**సూపర్ సిక్స్, సంక్షేమంపై సీఎం సమీక్ష**



**అమరావతి, మే 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విద్యార్థులు జాతీ య, అంతర్జాతీయ స్థాయిల్లో చదువుకునేందుకు వారికి పావలా వడ్డీకే విద్యా రుణం అందించేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ల సదస్సులో సూపర్ సిక్స్ పథకా లు, సంక్షేమంపై సమీక్షించారు. అన్నదాత సుఖీభవ, దీపం 2.0, స్త్రీశక్తి, దివ్యాంగశక్తి, తల్లికి వందనం తదితర పథకాలపై పలు సూచనలు చేశారు. నిర్దిష్ట తేదీల్లో దీపం 2.0 కింద ఇచ్చే సబ్సిడీ డబ్బులు లబ్ధిదారులకు అందేలా చూడాలని స్పష్టం చేశారు. దీపం 2.0 పథకానికి ఇప్పటి వరకు రూ.3504 కోట్ల మేర ఖర్చు అయిందని, 1.08 కోట్ల మంది లబ్ధిదారులున్నారని తెలిపారు. స్త్రీశక్తి కింద మహిళలు ఇప్పటి వరకు 60.6 కోట్ల ప్రయాణాలు చేశారని, ఏడాదికి రూ.1940 కోట్లు ఖర్చు పెడుతున్నామన్నారు. తల్లికి వందనం ద్వారా 67 లక్షల మందికి రూ.10 వేల కోట్లు ఇస్తున్నామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం 78 లక్షల విద్యార్థుల వివరాలను ధ్రువీకరించే పనిని స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేపడుతున్నట్లు అధికారులు ఈ సందర్భంగా వివరించారు. ఈ నెల 19న 'మత్స్యకారుల సేవలో..' కార్యక్రమం చేపడుతున్నామని, రూ.286 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు సీఎం సమావేశంలో తెలిపారు. 'ఆటో డ్రైవర్ల సేవలో..' పథకాన్ని ఎలాంటి లోపాలు లేకుండా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఇమామ్, మౌజన్లకు, ఫాస్టర్లకు పంపిణీ సజావుగా సాగేలా చూడాలన్నారు.

నెట్ జీరో హెల్తీ క్యాంప్‌సల ఏర్పాటు

"హాస్టళ్లలో ఏదీ వృథా కాకుండా చూడాలి. నెట్ జీరో విధానాన్ని హాస్టళ్లకు వర్తింపచేయాలి. నెట్ జీరో హెల్తీ క్యాంప్‌సలు ఏర్పాటు చేయాలి. ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో అవసరమైన కూరగాయలు అక్కడే పండించుకునేలా ఏర్పాటు చేయాలి' అని సీఎం సూచించారు. మరో 10 గురుకులాలను ఐఐటీ/నీట్ కేంద్రాలుగా మార్చాలని ఆదేశించారు. ఈ విద్యాసంస్థలను కార్పొరేట్ సంస్థలు దత్తత తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గీతం యూనివర్సిటీ 500 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచిత విద్య అందించేందుకు ముందుకొచ్చిందని అధికారులు తెలిపారు. గిరిజన, ఎస్సీ సంక్షేమ శాఖలో చదువుతున్న విద్యార్థులు ఐఐటీ ర్యాంకులు సాధించేలా శిక్షణ ఇవ్వాలని సీఎం నిర్దేశించారు. విదేశాల్లో ఉద్యోగాలు దక్కించుకునేలా ఎస్సీ, ఎస్టీ యువతకు జర్మన్ భాష నేర్పిస్తున్నామని, ఈ ఏడాది కూడా కొనసాగించాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో కాఫీ, పసుపు, కుంకుమ పువ్వు సాగు చేపడుతున్నామని, వాల్యూ అడిషన్ వచ్చే లా ప్రాసెసింగ్ చేపట్టాలన్నారు. అల్లూరి జిల్లాలో నేచురల్ ఫార్మింగ్, ట్రేసబులిటీ, సర్టిఫికేషన్ లాంటి ప్రక్రియలు చేపట్టాలన్నారు.

రోడ్ల మరమ్మతులకు నిధుల్లేవ్..

గుంతలు పడిన రోడ్లను త్వరగా మరమ్మతు చేసేందుకు కలెక్టర్ల వద్ద అత్యవసర నిధులు లేవని కలెక్టర్లు సీఎంకు తెలిపారు. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ లు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, ఆర్ అండ్ బీ రోడ్ల నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన కొన్ని భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని పూర్తి చేయాలని కొందరు కలెక్టర్లు చెప్పగా.. ఆ మేరకు చర్య లు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. కొత్త జిల్లాల్లో జిల్లా స్థాయి అధికారులకు జీతాలిచ్చే పరిస్థితి లేదని కొంత మంది కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకురాగా.. వెంటనే ఆయా జిల్లాల కలెక్టర్ల పరిధిలోనే జీతాలు అందేలా చూడాలని సీఎం ఆర్థిక శాఖ అధికారులకు సూచించారు. కాగా, సూపర్ సిక్స్ పథకాలను సమీక్షించే క్రమంలో పింఛన్లపై సమీక్ష చేసేందుకు సెర్ప్‌కు సంబంధించి ఒక్క అధికారి కూడా హాజరుకాకపోవడంపై సీఎం మండిపడ్డారు. 'ఒక్కరు కూడా రాలేదా? రమ్మని చెప్పండి.. తమాషాపడుతున్నారు!' అని అసహనంవ్యక్తం చేశారు.

ఎస్సీ, ఎస్టీలకు 5 లక్షలతో యూనిట్లు సెర్ప్, మెప్మాతో అనుసంధానం చేసుకుని ఎస్సీ, ఎస్టీలకు రూ.5 లక్షలతో యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# సినిమా



## ఒకప్పుడు ఈవీవీ, రాజేంద్రప్రసాద్‌లతో సినిమాలు.

దివంగత దర్శకుడు ఈవీవీ సత్యనారాయణ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. సుమారు 50కు పైగా సినిమాలను తెరకెక్కించిన ఆయన తెలుగు ఆడియెన్స్ ను కడుపుబ్బా నవ్వించారు. మెగాస్టార్ చిరంజీవి, నాగార్జున, వెంకటేష్, మోహన్ బాబు, జగపతిబాబు, సుమన్.. ఇలా ఎంతో మంది స్టార్ హీరోలతో కలిసి సూపర్ హిట్ సినిమాలు తీశారు ఈవీవీ. ఇక ఈ దర్శకుడు తన కెరీర్ ప్రారంభలో రాజేంద్ర ప్రసాద్ తో ఎక్కువగా సినిమాలు చేశారు. అప్పుల అప్పారావు, ఆ ఒక్కటి అడక్కు, అలీ బాబా అరడజను దొంగలు వంటి ఎన్నో సూపర్ హిట్ సినిమాలు వీరి కాంబోలో వచ్చాయి. ఇందులో ఆ ఒక్కటి అడక్కు సినిమా ఎంత పెద్ద హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. 1993లో రిలీజైన ఈ చిత్రం ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది. అయితే ఈ సినిమా యూనిట్ లో భాగంగా ఈవీవీ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసిన ఒకాయన ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో ఎమ్మెల్యేగా సేవలందిస్తున్నారు. ఆయన మరెవరో కాదు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు. తాజాగా ఆయన విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌లో సీనియర్ నటుడు నటకిరీటీ రాజేంద్రప్రసాద్ ను అనుకోకుండా కలిశారు. ఇద్దరూ చాలాసేపు మాట్లాడుకున్నారు. ఇదే సమయంలో ఒక ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది అదేంంటే.. ఈశ్వరరావు దివంగత దర్శకుడు ఈవీవీ సత్యనారాయణ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశారట. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నారు.రాజేంద్రప్రసాద్ తో కలిసున్న ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసిన ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఇలా రాసుకొచ్చారు.. 'ఒకప్పుడు సినీ రంగంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించిన నేను... ఈరోజు ప్రజల ఆశీస్సులతో ఎచ్చెర్ల ఎమ్మెల్యేగా సేవ చేసే స్థాయికి రావడం ఎంతో ఆనందంగా, భావోద్వేగంగా అనిపిస్తోంది. విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌లో నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ గారిని 33 ఏళ్ల తర్వాత అనుకోకుండా కలవడం మరింత ప్రత్యేకంగా మారింది. నేను నన్ను పరిచయం చేసుకోగానే ఆయన ఆశ్చర్యంతో... 'అప్పటి నా అసిస్టెంట్ డైరెక్టర్ ఈశ్వరేనా... ఈనాడు ఎమ్మెల్యేగా!" అంటూ ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకోవడం హృదయాన్ని తాకింది. ఆనాడు ప్రముఖ దర్శకుడు ఈ వి వి సత్యనారాయణ గారి వద్ద కలిసి పని చేసిన రోజుల్ని ఇద్దరం స్మరించుకున్నాం. సినిమా సెట్స్ నుంచి ప్రజాసేవ వేదిక వరకు సాగిన ఈ ప్రయాణం... కష్టానికి, నిబద్ధతకు, ప్రజల ఆశీస్సులకు నిదర్శనం. ప్రజాసేవే నా అసలు సినిమా... ప్రజల ప్రేమే నా అతిపెద్ద అవార్డు' అని ట్వీట్ చేశారు ఎచ్చెర్ల ఎమ్మెల్యే. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి. అలాగే ఎమ్మెల్యే అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేశాడని తెలిసి అందరూ ఆశ్చర్యపోతున్నారు.



## మండే ఎండల్లోనూ మీ ముఖం చందమామలా మెరవాలంటే.



ఎండ వేడిమి నుండి ఉపశమనం పొందడానికి కీరదోస ఎంతో ఉపయోగపడుతుంది. కానీ ఇది కేవలం తినడానికి మాత్రమే కాకుండా చర్మ సంరక్షణకు కూడా మంచిది. దానిలోని విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు నేరుగా చర్మం లోపలికి చొచ్చుకుపోయి, దాని కాంతిని పెంచడంలో సహాయపడతాయి. దీనిని క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల చర్మం యవ్వనంగా మారుతుంది. ఎండదెబ్బ వలన ఏర్పడిన నల్ల మచ్చలను త్వరగా తొలగిస్తుంది.కలబంద-కీరదోస ఫేస్ ప్యాక్

ఎండ వేడిమి వల్ల చర్మం నల్లగా కమిలిపోతే.. ఒక టేబుల్ స్పూన్ కలబంద జెల్‌ను తురిమిన కీరదోసతో కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు రాసుకుని కేవలం 15 నిమిషాలు ఆగితే చాలు తాజాగా, కాంతివంతంగా ఉండే చర్మాన్ని పొందొచ్చు. ఈ కలబంద, కీరదోస ప్యాక్ ముఖ్యంగా ముడతలను తొలగించి, చర్మ స్థితిస్థాపకతను పునరుద్ధరించడానికి బాగా పనిచేస్తుంది. ఎండవల్ల వచ్చిన నల్లదనాన్ని తొలగించడానికి, కీరదోస గుజ్జును రెండు చెంచాల పెరుగుతో కలిపి.. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి 30 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఆ తర్వాత చల్లటి నీటితో కడిగేయాలి. ఈ ప్యాక్ చర్మంపై ఉండే అధిక నూనెను నియంత్రిస్తుంది. చర్మంలోని సహజ తేమను కాపాడుతూ దానిని మృదువుగా చేస్తుంది.

కీరదోస-పాలు ఫేస్ ప్యాక్


అర కప్పు పచ్చి కీరదోస గుజ్జులో ఒక టేబుల్ స్పూన్ పచ్చి పాలు, చిటికెడు పసుపు పొడి కలిపి ఒక ప్యాక్ తయారు చేసుకోవాలి. దీనిని ముఖానికి, మెడకు పట్టించి 20-30 నిమిషాల పాటు అలాగే వదిలేయండి. అది ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఈ మిశ్రమం అన్ని రకాల చర్మాలకు అనుకూలమైనది. చర్మంపై ఉన్న నల్ల మచ్చలను తొలగించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. చర్మం కోల్పోయిన తేమను, కాంతిని తిరిగి పొందడానికి ఒక చెంచా తేనె, ఒక చెంచా రోజ్ వాటర్‌ను తురిమిన కీరదోసతో కలపాలి. ఈ ప్యాక్‌ను చర్మంపై అప్లై చేసి 25 నిమిషాల పాటు ఉంచడం వల్ల చర్మానికి లోపలి నుంచి తేమ అందుతుంది. దీనిని క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల చర్మం మరింత మృదువుగా, నునుపుగా, మచ్చలు లేకుండా తయారవుతుంది.

కీరదోస-శనగపిండి ఫేస్ ప్యాక్

శనగపిండి, కీరదోస రసం మిశ్రమం చర్మాన్ని లోతుగా శుభ్రపరచడానికి, చర్మ కాంతిని పెంచడానికి ఉపయోగపడుతుంది. రెండు చెంచాల శనగపిండిని తగినంత కీరదోస రసంతో కలిపి చిక్కటి పేస్ట్ లా తయారుచేసి ముఖానికి, మెడకు పట్టించాలి. 30 నిమిషాల తర్వాత దీనిని కడిగేయాలి.

జిడ్డు చర్మ సమస్యలు, ముడతలను తగ్గించడానికి 2 టీస్పూన్ల కీరదోస రసంలో 1 టీస్పూన్ ముల్తానీ మట్టి, రోజ్ వాటర్ కలపాలి. ఈ ప్యాక్‌ను ముఖానికి అప్లై చేసి, 30 నిమిషాల పాటు ఆగి, అది ఆరిన తర్వాత కడిగేయాలి. ఇది ఎండదెబ్బ మచ్చలను చాలా త్వరగా తగ్గిస్తుంది. చర్మం సాగిపోకుండా నిరోధించడంలో ఈ ప్యాక్ సహాయపడుతుంది. కీరదోస వంటి సహజ పదార్థాలు చర్మానికి చాలా సురక్షితమైనవి. పైగా తక్కువ ఖర్చుతో ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా సహజమైన కాంతిని పొందడానికి ఫేస్ ప్యాక్‌లను తయారు చేసుకోవచ్చు.

## పుచ్చకాయ తిన్న వెంటనే నీళ్లు ఎందుకు తాగకూడదు..?



తీవ్రమైన వేడిలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి పుచ్చకాయకు మించిన ప్రత్యామ్నాయం లేదంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే పుచ్చకాయలో దాదాపు 95 శాతం నీరు ఉంటుంది. అయితే పోషకాహార నిపుణుల ప్రకారం ఈ పండు పూర్తి ప్రయోజనాలను పొందాలంటే దానిని తినడానికి సరైన నియమాలను పాటించాలి. పుచ్చకాయను తప్పుడు ఆహారంతో కలిపి తినడం వల్ల శరీరానికి మేలు కంటే కీడే ఎక్కువగా జరిగే అవకాశం ఉందని పోషకాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా మంది పుచ్చకాయను కోసి తినడానికి ముందు చాలా సేపు బయట లేదా ఫ్రిజ్‌లో ఉంచుతారు. కోసిన పుచ్చకాయపై సాల్మొనెల్లా లేదా ఇ. కోలి వంటి హానికరమైన బ్యాక్టీరియా త్వరగా పెరుగుతుంది. అందువల్ల పచ్చకాయను కోసిన వెంటనే ఎక్కువ సేపు ఉంచకుండా వెంటనే తినడం మంచిది.పుచ్చకాయ తిన్న వెంటనే చేపలు, మాంసం, గుడ్లు వంటి అధిక ప్రోటీన్ ఉన్న ఆహారాలను తినకూడదు. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమైనప్పటికీ, దానిలోని ప్రోటీన్‌ను విచ్ఛిన్నం చేయడానికి శరీరానికి చాలా సమయం పడుతుంది. ఈ రెండింటి కలయిక కడుపు ఉబ్బరానికి, తీవ్రమైన అజీర్ణానికి దారితీయవచ్చు. అలాగేపుచ్చకాయ తిన్న వెంటనే పాలు, పెరుగు, జున్ను వంటి పాల ఉత్పత్తులను తీసుకోవడం వల్ల కడుపులోని జీూం స్థాయిపై ప్రతికూల ప్రభావం పడుతుంది. పుచ్చకాయలోని నీటి శాతం కడుపులోని ఆమ్లాన్ని పలుచబరుస్తుంది. దీనివల్ల పాల ఉత్పత్తులను జీర్ణం చేసుకోవడం కష్టమవుతుంది. ఇది కడుపు ఉబ్బరం లేదా గ్యాస్ వంటి అసౌకర్యానికి దారితీసే ప్రమాదం ఉంది. పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి దానిని తిన్న వెంటనే ఎక్కువగా నీళ్లు తాగడం మంచిది కాదు. పుచ్చకాయ తిన్న తర్వాత నీళ్లు తాగడం వల్ల జీర్ణక్రియ మందగించి, కడుపులో అసౌకర్యం పెరగవచ్చు. ఈ పండును తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల తర్వాత నీళ్లు తాగాలని నిపుణులు సూచిస్తున్నారు.

నారింజ, నిమ్మకాయలు, ద్రాక్ష వంటి పుల్లని పండ్లతో పుచ్చకాయను తినడం అస్సలు ఆరోగ్యకరం కాదు. పుచ్చకాయ తీపి పండు. కాబట్టి పుల్లని పండ్లతో దాని కలయిక జీర్ణ సమస్యలకు కారణం కావచ్చు. కడుపు సమస్యలు ఉన్నవారు ఈ రెండు రకాల పండ్లను కలిపి తినడం మానుకోవాలి. రాత్రిపూట లేదా నిద్రపోయే ముందు పుచ్చకాయ తినడం వల్ల జీర్ణక్రియపై అదనపు భారం పడి, నిద్రకు భంగం కలుగుతుంది. జీర్ణక్రియ చురుకుగా ఉండే ఉదయం లేదా మధ్యాహ్నం పూట పుచ్చకాయ తినడం ఉత్తమం. శరీరానికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు, భారీ భోజనం చేసిన వెంటనే పుచ్చకాయ తినడం మానుకోండి. పుచ్చకాయ తినేటప్పుడు ఈ చిన్న విషయాలను పాటిస్తే మీరు తాజాగా ఉండటమే కాకుండా పూర్తి పోషకాలను కూడా పొందుతారు. ఆరోగ్యంగా ఉండటానికి కాలానుగుణంగా లభించే పండ్లను సరైన సమయంలో, సరైన పద్ధతిలో తినే అలవాటును పెంచుకోవడం చాలా అవసరం.

## టీమిండియా టీ20 కెప్టెన్సీలో భారీ మార్పు..

**భారత టీ20 క్రికెట్‌లో కొత్త శకం ప్రారంభం కాబోతోంది. ఇంగ్లాండ్, ఐర్లాండ్ పర్యటనల కోసం భారత జట్టు సారథ్య బాధ్యతల్లో కీలక మార్పులు చేసేందుకు బీసీసీఐ సిద్ధమైంది. ప్రస్తుత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫామ్ కోల్పోవడంతో, వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శామ్సన్‌ను కొత్త కెప్టెన్‌గా నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నిర్ణయం భారత క్రికెట్ భవిష్యత్తును మార్చేలా ఉంది.**




తాజా నివేదికల ప్రకారం, టీమ్ ఇండియా తదుపరి టీ20 కెప్టెన్‌గా సంజూ శామ్సన్ పేరును అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ తీవ్రంగా పరిశీలిస్తోంది. ఇటీవలి కాలంలో సంజూ ప్రదర్శన అత్యద్భుతంగా ఉండటమే దీనికి ప్రధాన కారణం. టీ20 ప్రపంచకప్ 2026లో వెస్టిండీస్‌పై 97 పరుగులు, అలాగే ఇంగ్లాండ్, న్యూజిలాండ్‌తో జరిగిన కీలక మ్యాచ్‌ల్లో వరుసగా 89 పరుగులతో రాణించి జట్టును గెలిపించిన తీరు సెలక్టర్లను కట్టిపడేసింది. మైదానంలో ఆయన ప్రశాంతత, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం సంజూను కెప్టెన్సీ రేసులో నిలబెట్టాయి.సూర్యకుమార్ యాదవ్‌పై పెరిగిన ఒత్తిడి.. ప్రపంచకప్ అందించిన కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్‌కు మంచి గుర్తింపు ఉన్నప్పటికీ, ఇటీవలి కాలంలో ఆయన బ్యాటింగ్ ఫామ్ ఆందోళన కలిగిస్తోంది. కెప్టెన్ అయ్యాక ఆడిన 52 మ్యాచ్‌ల్లో కేవలం 1232 పరుగులు మాత్రమే చేయడం ఆయన స్థాయికి తక్కువగా పరిగణించబడుతోంది. దీనికి తోడు పెరుగుతున్న వయస్సు, తరచుగా వేధిస్తున్న మణికట్టు గాయాలు సెలక్టర్లను పునరాలోచనలో పడేశాయి. ఒకవేళ సూర్యను కెప్టెన్‌గా కొనసాగించినా, సంజూ శామ్సన్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించి భవిష్యత్తు నాయకుడిగా తీర్చిదిద్దాలని బోర్డు భావిస్తోంది.

శ్రేయస్ అయ్యర్ వెనుకబడటానికి కారణం ఇదే..! ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను విజేతగా నిలిపిన రికార్డు ఉన్నప్పటికీ, శ్రేయస్ అయ్యర్ జాతీయ టీ20 జట్టులో రెగ్యులర్ సభ్యుడిగా లేకపోవడం ఆయనకు మైనస్ అయింది. జట్టులో సుస్థిర స్థానం లేని ఆటగాడికి నాయకత్వ బాధ్యతలు అప్పగించడం సరైనది కాదని సెలక్టర్ల భావన. అందుకే అద్భుతమైన ఐపీఎల్ రికార్డు ఉన్నా, ప్రస్తుతానికి సంజూ శామ్సన్ కంటే అయ్యర్ వెనుకబడిపోయారు.భవిష్యత్తు ప్రణాళికలు.. రాబోయే ఇంగ్లాండ్, ఐర్లాండ్ సిరీస్‌లు భారత క్రికెట్‌లో కొత్త నాయకత్వానికి పునాది వేయనున్నాయి. యువ ఆటగాళ్లకు ప్రాధాన్యతనిస్తూ, 2028 ఒలింపిక్స్, తదుపరి ప్రపంచకప్ లక్ష్యంగా బలమైన జట్టును నిర్మించాలని బీసీసీఐ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో సంజూ శామ్సన్ లేదా సూర్యకుమార్ యాదవ్.. వీరిలో ఎవరు జట్టును ముందుండి నడిపిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 . email:kvp6858@gmail.com, website :www.crimecounter.In